

బలమైన నమ్మకం కల్గించాలి : డిఆర్ఒ

ప్రజాశక్తి - రాయచోటి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రజల్లో బలమైన నమ్మకాన్ని కలిగేలా వారి సమస్యలను ఎప్పటికప్పుడూ పరిష్కాం చూపాలని జిల్లా అధికారులను డిఆర్ఒ సత్యనారాయణ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పేర్కొన్నారు. ఆయా శాఖల్లో తమ కింది స్థాయి అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న అర్జీలను పరిశీలించి బియాండ్ ఎస్‌ఎల్‌ఎలోకి ఏ ఒక్క అర్జీ వెళ్లకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. గడువు దాటి ఒక్క సమస్య కూడా ఉండకూడదన్నారు. అధికారులు అందరూ కూడా బాధ్యతతో ప్రజా సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకు?!

- రూ.8,800 కోట్లతో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు
- జెఎస్‌డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్‌కు అప్పగింత
- సోమశిల దగ్గర హైడ్రో స్టోరేజీ పరిశ్రమ



ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎట్టకేలకు ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. సోమవారం విజయవాడలో ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర పెట్టుబడుల ప్రమోషన్‌బోర్డు నుంచి ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రూ.8,800 కోట్లతో జెఎస్‌డబ్ల్యు స్టీల్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించినట్లు సమాచారం. మొదటి దశ కింద రూ.3,300 కోట్లతో ఏడాదికి మిలియన్ టన్నుల ఉత్పత్తులు, రెండవ విడత కింద మూడు మిలియన్ టన్నుల ఉత్పత్తుల టర్నోవర్ చేయనుంది. 2007లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సర్కారు జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని చిటిమిటిచింతల సమీపంలో 10,800 ఎకరాలతోపాటు మరో నాలుగు వేల ఎకరాల విమానాశ్రయ భూముల్లో రూ.20 వేల కోట్లతో 30 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో బ్రహ్మణీ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్ అకాల మరణానంతరం బ్రహ్మణీ యాజమాన్యాన్ని కోర్టు కేసులు చుట్టుముట్టడంతో మూలనపడింది. అనంతరం ముఖ్యమంత్రులుగా వచ్చిన రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి ఉక్కుపరిశ్రమ ఏర్పాటు అంశాన్ని నిర్లక్ష్యం చేయడంతో అటకెక్కడం తెలిసిందే. అనంతరం 2014 రాష్ట్ర విభజన సందర్భంగా రాష్ట్ర విభజన హక్కు చట్టంలో అప్పటి యుపిఎ సర్కారు పేర్కొన్న విధంగా ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాల్సి ఉంది. 2014 సార్వత్రిక ఎన్నికల్లో యుపిఎ ఓటమి పాలు కావడంతో కేంద్రంలో ఎన్‌డిఎ, రాష్ట్రంలో టిడిపి సర్కారు ఏర్పడింది. అప్పటి టిడిపి సర్కారు నాలుగేళ్ల నిర్లక్ష్యానికి వెరసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సాంకేతిక కారణాలు, లాభదాయకత కాదనే పేర్లతో మూలన పడేసింది. 2019 సార్వత్రిక ఎన్నికల ముంగిట 2018 డిసెంబర్ 27న ముఖ్యమంత్రి చంద్రబాబు సర్కారు జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం కంబాలదిన్నె సమీపంలో రూ.18 వేల కోట్ల వ్యయంతో 30 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో కూడిన రాయలసీమ స్టీల్ కార్పొరేషన్ పేరుతో శంకుస్థాపన చేసింది. 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో వైసిపి అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో ఉత్పత్తిని ప్రారంభిస్తామని హామీనిచ్చిన సంగతి తెలిసిందే. 2019 డిసెంబర్ 23న ముఖ్యమంత్రి హోదాలో వైఎస్ జగన్ రూ.15 వేల కోట్లతో 20 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో జమ్మలమడుగు మండల పరిధిలోని సున్నపురాళ్లపల్లి దగ్గర మూడు వేల ఎకరాల్లో మరోసారి శంకుస్థాపన చేశారు. పరిశ్రమ ఏర్పాటును విస్మరించారు. మూడేళ్ల అనంతరం సిపిఎం, సిపిఐ అనుబంధ ప్రజా సంఘాలు పాదయాత్ర, బైక్‌జాతాలు చేపట్టడంతో ప్రభుత్వంలో కదలిక వచ్చింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆగమేఘాల మీద స్పందించి ఎస్‌ఐపిబి సమావేశాన్ని ఏర్పాటు చేసి జెఎస్‌డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్ కంపెనీ రెండు దశల్లో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం వరకు బాగానే ఉంది. ఆచరణ ఎప్పుడు అనేదే తేలాల్సి ఉంది. అయితే జెఎస్‌డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్ ఎప్పుడు పనులు చేపడుతుంది, ఎప్పటికికి ముగించి ఉక్కు ఉత్పత్తులను ఎప్పుడు ఉత్పత్తి చేస్తుందో వేచి చూడాల్సి ఉంది. సోమశిల రిజర్వాయర్ ఆవరణంలో హైడ్రో స్టోరేజీ పరిశ్రమ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఏదేమైనా జిల్లాలో ఉక్కు పరిశ్రమ, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు కారణంగా 25 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి, మరో లక్ష మందికి పరోక్ష ఉపాధి లభించనున్నట్లు తెలుస్తోంది.


నష్టం మిగిల్చిన 'మాండూస్'

- 707 ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు
- రూ.5.21 కోట్ల మేర నష్టం అంచనా
- ఉద్యాన పంటలపై అధిక ప్రభావం

ప్రజాశక్తి - రాయచోటి

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మాండూస్' తుపాను తీరం దాటినా అన్నమయ్య జిల్లాలపై తన ప్రతాపాన్ని చూపి రైతులను నష్టం మిగిల్చింది. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు అన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. జిల్లాలోని 12 మండలాల్లో భారీవర్షం కురిసింది. జిల్లాలోని 30 మండలాల్లో 12 మండలాల్లో భారీ వర్షం కురవగా మిగతా మండలాల్లో ఒక మోస్తరుగా పడింది. వర్షాలకు వరి, మిర్చి, కంది, పెసర, మునగ, టమోటా, బొప్పాయి, అరటి, మినుము పంటలు తడిశాయి. చేతికి అందివచ్చిన పంటలు నీటిపాలయ్యాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో 2,67,9111 ఎకరాల్లో రైతులు పంట సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా మాండూస్ తుపాన్ ప్రభావంతో వరి 435 ఎకరాలు, జొన్న 25 ఎకరాలు, రాగులు 25, వేరుశనగ 7.5 ఎకరాలు, పొద్దుతిరుగుడు 10 ఎకరాలు, నువ్వులు 10 ఎకరాలు నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా. వరి సాగు ఆలస్యమవడం వల్ల కోతలకు మరోవారం పది రోజులు సమయం ఉందని, అందువల్ల నష్టం తక్కువగా ఉండవచ్చునని చెబుతున్నారు. ఉద్యానవన శాఖలో అరటి 174.8, టమోటా 55.68, చెర్రీ 21, పూల తోటలు 10.6, బొప్పాయి 3, బీన్స్ 2.8, కూరగాయలు 2.6, గోదుమల 2, అలుగడ్డలు 2, కాలిఫ్లవర్ 1.6, మొట్టికాయలు 1.4, మిరపకాయలు 1.2, రెడ్ గ్రౌండ్ 1, వంకాయ 0.4, మునగ 0.4, క్యాబేజీ 0.4 మొత్తం 282.88 హెక్టార్లలో 482 మంది రైతులు నష్టపోయారు. వీటి విలువ దాదాపు రూ.521.81 లక్షలు నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు .


రాజంపేట : నేలకొరిగిన అరటి తోట


నేలకొరిగిన వరి పంట

పలుచోట్ల విద్యుత్ స్తంభాలు ధ్వంసం

తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా 4 సబ్‌స్టేషన్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. 2 సబ్ స్టేషన్లకు మరమ్మతులు చేపట్టారు. 33 కెవిఎస్ విద్యుత్ స్తంభంపై రెండు మాన్లు విరిగిపడ్డాయి. మదనపల్లి డివిజన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో వెంటనే మరమ్మతులు చేపట్టారు. 11 కెవి విద్యుత్ స్తంభం, 18 టెలిఫోన్ స్తంభాలను మరమ్మతులు చేపట్టారు. 11 కేవీ లైన్స్ తెగిపోగా 9 మరమ్మతులు చేశారు. 13 ఎల్‌టి స్తంభాలు విరిగిపడడంతో తొమ్మిందిటిని మాగు చేశారు. డిటిఆర్‌ఎస్ ట్రాన్స్‌ఫార్మర్లు 12 దెబ్బతినడంతో ఐదు మరమ్మతులు చేశారు. పీలేరు మండలంలో ఐదు గ్రామాలకు విద్యుత్ సరఫరా ఆటంకం రావడంతో వెంటనే పునరుద్ధరించారు. జిల్లాలో ఎలాంటి ఆవాంఛనీయులు సంఘటనలు చోటు చేసుకోకుండా రాయచోటి , మదనపల్లె, రాజంపేట డివిజన్లలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.

తుపాను బాధితులను ఆదుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మాండూస్ తుపాను బాధితులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు, నాయకులు ఫయాజ్ లతో కలిసి శ్రీనివాసులు మాట్లాడుతూ తుపాను తీవ్ర నష్టాలను మిగిల్చిందని, పంటలపై తీవ్ర ప్రభావం చూపి, రైతుల వెన్ను విరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుపాను తీరం దాటిన తర్వాత కూడా వర్షాలు కొనసాగు తున్నాయన్నారు. తమ పొలాల్లోని పంట పరిస్థితిని చూసి రైతులు కన్నీరుమున్నీరవుతున్నారని వివరించారు. జిల్లాలోని మదనపల్లి, పీలేరు, రాజంపేట, లక్కిరెడ్డిపల్లి, నిమ్మనపల్లి, కురబలకోట, బి.కొత్తకోట, పెనగలూరు, రామాపురం మండలాల పరిధిలోని 15,647 ఎకరాల్లో పంటలు నేలకొరగాయని పేర్కొ న్నారు. అరటి, ఉల్లి, టమోటా, కర్బూజా పంటలకు నష్టం వాటిల్లిందని, వరి పంట దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. 33 శాతం మేరకు నష్టం వాటిల్లితేనే ఎన్యూమరేషన్ చేసిన అనంతరం పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా కట్టే అవకాశం ఉన్నదని తెలిపారు. దీనివల్ల అరటి, ఉల్లి, టమోటా, కర్బూజా రైతులకు నష్టపరిహారం దూరం అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు స్పందించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా ముఖ్యమంత్రిపై ఒత్తిడి తేవాలని కోరారు. అధికారులు తూతూ మంత్రంగా ప్రకటనలు చేయడం కాకుండా క్షేత్ర స్థాయి పరిశీలన చేసి రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు


బహుదా నది నుంచి దిగువకు విడుదల చేసిన నీరు

బహుదా నుంచి నీటి విడుదల

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధిలోని బహుదా ప్రాజెక్టు నుంచి సోమవారం మధ్యాహ్నం నుండి భారీగా వరద నీటిని దిగువకు మూడు గేట్ల ద్వారా 1000 క్యూసెక్కులు విడుదల చేశారు. తుపాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద నీరు సుమారు 500 క్యూసెక్కులు వచ్చి చేరుతోందని ఇరిగేషన్ ఎఇ శ్రీహరిరెడ్డి తెలిపారు. భారీగా వరద నీరు వస్తుండడంతో దిగువకు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. వరద ప్రభావం పెరిగే కొద్దీ నీటిని మరింతగా విడుదల చేస్తామని పేర్కొన్నారు. అగ్రహారం వద్ద బహుదా నదిపై తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి రోడ్డు వరద తాకిడికి తెగిపోయింది. వరద ప్రభావంతో బహుదా నదిపై ఎత్తయిన వంతెనలు లేక నిమ్మనపల్లి నుండి వాల్మీకిపురం, చింతపర్తికి రాకపోకలు స్తంభించాయి. ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని నిమ్మనపల్లి అహోబిలనాయుని చెరువు నిండి మొరవపోతోంది. బహుదా నది పరీవాహక ప్రాంత ప్రజలు, సంబంధిత అధికారులు అప్రమత్తంగా వుండవలసిందిగా ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేశారని పేర్కొన్నారు.

పంటల పరిశీలన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మాండూస్ తుపాను కారణంగా రైతులకు తీవ్ర నష్టం వాటిలింది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి వరి, టమోటా పంటలు దెబ్బతినడంతో దెబ్బతిన్న పంటలను సోమవారం మదనపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు శివశంకర్, వ్యవసాయ అధికారి నాగప్రసాద్ పరిశీలించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించి పంట నష్టం అంచనా వేశారు. కోతకు సిద్ధంగా ఉన్న 115 ఎకరాల వరకు పంట నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా గుర్తించారు. తుపాను కారణంగా నష్టం వాటిల్లిన రైతులు స్థానిక ఆర్బీకేల్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-పీలేరు

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా అంటువ్యాధులు విజృంభించే అవకాశం ఉందని, నివారణ చర్యలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉందామని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. సోమవారం పట్టణంలోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధులు నివారణ చర్యలు అనే అంశంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విద్యార్థులనుద్దేసించి మాట్లాడుతూ వర్షాల కారణంగా దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ వ్యాధులు, మలేరియా, డెంగీ, టైఫాయిడ్, కామెర్లు వంటి అంటు వ్యాధులు సోకే అవకాశం ఉందని పేర్కొన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు అధిక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని చెప్పారు. భోజనానికి ముందు, మలవిసర్జన తర్వాత, చేతులు శుభ్రత పాటించాలని, తాజా ఆహారం, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, దోమల నుండి రక్షణకు దోమతెరలు ఉపయోగించాలని పేర్కొన్నారు. రోడ్లపై అమ్మే పానీపూరీ, జంక్‌ఫుడ్‌లకు దూరంగా ఉండాలని, ఇంటి భోజనం చేయడం శ్రేయస్కరం అని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత వంటి ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ఎఎన్‌ఎం విజయకుమారి, సిహెచ్‌ఒ ఆయేషా, సోషియల్ వర్కర్ రాజమ్మ, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ఆరోగ్య జాగ్రత్తలు వివరిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్ నాయక్

పోలీస్ స్పందనకు 32 ఫిర్యాదులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్


సమస్యలు తెలుసుకుంటున్న ఎస్‌పి

జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. మొత్తం 32 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదు దారులతో ఆయన నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి సత్వరమే చట్టపరిధిలో పరిష్కారం చూపాలని సూచించారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాల దరఖాస్తులు అందించారు. చట్టపరిధిలో సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు.

మానవత దృక్పథంతో వ్యవహరించాలి

వీడియో కాన్ఫరెన్సు సమీక్షలో సిఎం జగన్

ప్రజాశక్తి - రాయచోటి

బాధితుల పట్ల కలెక్టర్లు, అధికారులు అత్యంత మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి మాండూస్ తుపాను, భారీ వర్షాలపై అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, వైఎస్‌ఆర్ కడప, ప్రకాశం, నెల్లూరు జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. అన్నమయ్య జిల్లాలోని కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ గిరీషా పిఎస్, ఎస్‌పి హర్షవర్ధన్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎన్యుమరేషన్ విషయంలో ఉదారంగ వ్యవహరించాలన్నారు. రైతులు నిరాశ గురి కాకూడదన్నారు. రంగుమారిన ధాన్యమైనా, తడిసిన ధాన్యమైనా కొనుగోలు చేయలేదన్న మాట ఎక్కడా రాకూడదన్నారు. ఒకవేళ రైతులు తాము బయట అమ్ముకుంటున్నామన్నా సరే కూడా వారికి గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తుపాను ప్రభావం వల్ల వర్షాలు కురిసిన జిల్లాల్లో కలెక్టర్లందరూ చర్యలు తీసుకోవాలన్నారు. దెబ్బతిన్న చోట మళ్లీ పంటలు వేసుకోవడానికి 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందించాలని పేర్కొన్నారు. ఎక్కడైనా ఇళ్లు ముంపునకు గురైతే ఆ కుటుంబానికి రూ.2 వేలతోపాటు, రేషన్ అందించాలన్నారు. ఇంట్లోకి నీళ్లు వచ్చినా సరే ప్రభుత్వం పట్టించుకోలేదనే మాట రాకూడదన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్లు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. పట్టణాలు, పల్లెలతో సంబంధం లేకుండా సహాయాన్ని బాధితులందరికీ అందించాలన్నారు. గోడకూలి ఒకరు మరణించారన్న ఘటన జరిగినట్టుగా సమాచారం వచ్చింది. వారికి పరిహారం వెంటనే అందించాలన్నారు. వారం రోజుల్లో ఈ సహాయం అంతా వారికి అందాలన్నారు. ఎక్కడైనా పశువులకు నష్టం జరిగినా సరే వారికి కూడా పరిహారం సత్వరమే అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నష్టపరిహారం అంచనాల నమోదును వెంటనే ప్రారంభించాలన్నారు. వచ్చే వారంరోజుల్లో ఈ ప్రక్రియ ముగించాలన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు సంబంధించి రైతులు ఎక్కడా కూడా నిరాశ గురి కాకుండా ఎన్యుమరేషన్ విషయంలో ఉదారంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా పశువులకు నష్టం జరిగి ఉంటే పరిహారం సత్వరమే అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

పరిహారం అందజేయాలి : కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

మాండూస్ తుపాన్ బాధితులకు ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిహారం అందజేయాలని కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో తుపాన్, ఎన్నికలు, రీసర్వే, తదితర అంశాలపై ఆర్డీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాండూస్ తుపాన్ ప్రభావంతో రైల్వేకోడూరు ప్రాంతంలో ఎక్కువగా నష్టం వాటిల్లిందని చెప్పారు. ఇళ్లు ముంపునకు గురైన కుటుంబాలకు, పశువులకు నష్టం జరిగిన వారికి త్వరితగతిన నష్టపరిహారం అందజేయాలన్నారు. తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు సంబంధించి రైతులు ఎక్కడా కూడా నిరాశ గురి కాకుండా జాగ్రత్తగా నష్టపరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు. ఓటర్, ఆధార్ కార్డు అనుసంధానానికి సంబంధించి 6బి ఫామ్స్ పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలన్నారు. ఓటు హక్కుకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని ఓటర్ల నిష్పత్తి తక్కువగా ఉన్న నియోజకవర్గాలలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ఓటర్ల జాబితాను పారదర్శకంగా చేపట్టి మరణించిన వారి ఓట్లను జాబితా నుండి తొలగించాలన్నారు. జిల్లాలో తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో మాట్లాడి వచ్చే బుధవారం లోపల భూ హక్కు పత్రాలు పంపిణీ చేయాలన్నారు. మిగతా గ్రామాలలో రిసర్వే పనులను ఇకనుంచి వేగవంతం చేయాలన్నారు. మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లకు స్థల సమస్య పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో వాలంటీర్ల ఆరోగ్యశ్రీ కార్డులకు ఇకెవైసి చాలా ముఖ్యమైందని చెప్పారు. సమావేశంలో డిఆర్‌ఓ సత్యనారాయణ, భూముల సర్వే విభాగం సహాయ సంచాలకులు జయరాజ్, ఎన్నికల విభాగపు తహశీల్దార్ శ్రావణి, కలెక్టరేట్ ఎఓ బాలకృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దృష్టికి భూ సమస్య

ప్రజాశక్తి-రామాపురం

దళితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆదేశించారు మండలంలోని సరస్వతిపల్లె, సరస్వతిపల్లె దళితవాడలలో సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి లబ్ధిదారులకు అందుతున్నాయా లేవా అడిగి తెలుసుకున్నారు. దళితులు తమ భూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దళితుల సమస్యలను విన్న ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులతో మాట్లాడిన వారి భూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు గ్రామంలో రోడ్డు బురదమయం కావడంతో వెంటనే సిమెంట్ రోడ్డు వేయాలని ఆదేశించారు. గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన శాసనసభ్యుడు గడికోట శ్రీకాంత్‌రెడ్డికి సర్పంచ్ మునీర్‌బాషా, డప్పులు, గజమాలలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ రెడ్డి, మాజీ ఎంపిపి, వైసిపి కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రవిశంకర్ రెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.


బురద రోడ్డులో వెళుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి


ఆర్‌టిసి బస్టాండులోకి చేరిన వర్షపు నీరు

చెరువును తలపిస్తున్న ఆర్‌టిసి బస్టాండు

ప్రజాశక్తి-పీలేరు

వర్షం కురిస్తే చాలు పీలేరు ఆర్‌టిసి బస్టాండు చెరువును తలపిస్తుంది. మాండూస్ తుపాను కారణంగా కురుస్తున్న వర్షానికి ఎగువ ప్రాంతాల్లోంచి వచ్చే నీటితో బస్టాండు ప్రాంతం కుంటను తలపిస్తోంది. బస్టాండు ఉండే ప్రాంతం లోతట్టు కావడంతో చిత్తూరు రోడ్డు, ఆర్‌టిసి నల్లగుట్ట, శ్రీకృష్ణ దేవరాయనగర్ ప్రాంతాల్లోని వర్షపునీరు నేరుగా బస్సులు ఆగే చోటికి చేరుకుంటాయి. ఫలితంగా అటు వాహనాలకు, ఇటు ప్రయాణీకులకు సమస్యగా మారుతోంది. ఈ నీరు వెళ్ళడానికి స్థానిక అధికారులు ఓ పైపులైను ఏర్పాటు చేసినా ఫలితం లేకుండా పోతోంది. ఇక్కడ ఏర్పాటు చేసిన పైపు వ్యాసార్ధానికి మించి నీరు చేరు తుండడంతో నీటితో పాటు కలసి వచ్చే చెత్తా చెదారం పైపుకు అడ్డపడి నీరు అలానే నిలిచుండి పోతున్నాయి. ఈ నీటి గమనానికి ప్రత్యామ్నాయ మార్గం చూపడం కోసం అన్నమయ్య జిల్లా ఆర్టీసి అధికారి జగదీష్ సంబంధిత ఆర్‌టిసి డిఇఇ, ఇతర సిబ్బందితో సర్వే చేయించారు. వర్షపు నీరు అధికమై ఒక్కోసారి బాస్టాండులోని ప్లాట్ ఫాంలపైకి చేరుకుని వ్యాపార సముదాయాల్లోని వ్యాపారులకు, ప్రయాణీకులకు కూడా సమస్యగా మారుతోంది. సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన తగిన ఏర్పాట్లు చేపట్టాలని ప్రయాణీకులు, వ్యాపారులు, స్థానికులు కోరుతున్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి : చైర్‌పర్సన్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరి సమస్యను తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజా, కమిషనర్ ప్రమీల పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వారు వినతిపత్రాలను స్వీకరించారు. పట్టణంలోని సుబాష్ రోడ్డు విస్తరణ, అక్రమ నిర్మాణాలు, ఆంజనేయస్వామి గుడి వీధిలో తాగునీటి సమస్య, రామారావు కాలనీలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కార నిమిత్తం ఆదేశాలు జారీ చేసినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘంలోని అన్ని శాఖాల అధికారులు పాల్గొన్నారు.

గంజాయి, డ్రగ్స్ మాఫియాను అరికట్టాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మాఫియాని అరికట్టాలని యువత జీవితాలు కాపాడాలని మదనపల్లి నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ అన్నారు. గంజాయి, డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న వారిపై నార్కోటిక్ కేసులను నమోదు చేయాలని సోమవారం మదనపల్లి 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిఐ మురళీకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో తెలుగుయువత నియోజవర్గ ప్రధాన కార్యదర్శి బవజన్, పట్టణ అధ్యక్షులు ప్రణయ్ రాయల్, ఉపాధ్యక్షులు ఉమేష్, అధికారప్రతినిగా శివ కుమార్, నాయకులు పాల్గొన్నారు.



క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేస్తున్న వివేక్ రెడ్డి

క్షయ నియంత్రణకు కృషి

ప్రజాశక్తి - వీరబల్లి

క్షయవ్యాధి నియంత్రణకు కృషి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని కడప లివిన్ ల్యాబ్ ఎండి వివేకరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో సోమవారం సర్పంచ్ జయరాణి ఆధ్వర్యంలో క్షయవ్యాధి గ్రస్తులకు పౌష్టికాహార కిట్లు అందచేశారు. ఈ సందర్భంగా వివేక్ రెడ్డి మాట్లాడుతూ క్షయ రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. మన దేశంలో టిబిని నియంత్రిస్తే ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాధిని చాలా వరకు నిర్మూలించినట్లవు తుందని చెప్పారు. డాక్టర్ వినయ్ బాబు, డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గుట ఆకలి లేకపోవడం, గళ్ళలో రక్తం పడటం వంటి లక్షణాలు ఉంటే టిబి పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. క్షయకు సంబంధించి అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉంద న్నారు. ఇంట్లోనే ఉండి ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా మందులతో పాటు సరైన పౌష్టికాహారం తీసుకుంటే వ్యాధిని నయం చేయవచ్చన్నారు. విఆర్‌డిఎస్ సంస్థ చైర్మన్ సురేంద్రారెడ్డి మాట్లాడుతూ టిబి బాధితులకు అండగా నిలిచి మనో ధైర్యం, ఆత్మ విశ్వాసం కల్పించేందుకు ఈ కార్యక్రమనికి శ్రీకారం చుట్టమన్నారు. సర్పంచ్ జయరాణిని వివేక్ రెడ్డి నవ్య దంపతులును విఆర్‌డిఎస్ సురేంద్రారెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ హరి, తుమ్మలరమేష్, ల్యాబ్‌టెక్నీషియన్ కల్పన, సుధాకర్‌బాబు, సుబ్బయ్య పాల్గొన్నారు.



మురుగునీటి కాలువలను శుభ్రం చేయడాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ సుబ్రమణ్యం

మురుగునీటి కాలువల్లో పూడికతీత

ప్రజాశక్తి -నిమ్మనపల్లి

మండల పరిధిలోని రాచవేటివారిపల్లి సర్పంచ్ సుబ్రమణ్యం సోమ వారం గ్రామంలోని మురుగు నీటికాలువలను దగ్గరుండి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాండూస్ తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామంలోని మురుగునీటి కాలువలు చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు కొట్టుకొచ్చి నిండిపోయాయని తెలిపారు. వర్షపు నీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో తుఫాను సహాయక చర్యలు చేపట్టామని అన్నారు. ఎగువమాచిరెడ్డిగారిపల్లిలో పారి శుద్ధ్యకార్మికులను, గ్రామస్తులను కలుపుకొని కాలువలను వర్షపు నీరు రోడ్లపై నిలువ లేకుండా కాలువల ద్వారా దిగువకు వెళ్లేలా పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తుఫాను కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు తలెత్తిన వెంటనే సర్పంచుకు, సచివాలయ సిబ్బందికి తెలపాలని కోరారు.



పెద్దచెరువును పరిశీలిస్తున్న ఎంపిడిఒ తాజ్‌మసూర్

చెరువును పరిశీలించిన ఎంపిడిఒ

ప్రజాశక్తి-మదనపల్లెఅర్బన్

మదనపల్లి రూరల్‌మండలంలోని పెంచుపాడు పెద్ద చెరువును ఎంపిడిఒ తాజ్ మసూర్ సోమవారం పరిశీలించారు. మాండూస్ తుఫాను దృష్ట్యా గత మూడు రోజులుగా కురు స్తున్న వర్షాలకు మండలం లోని చెరువులు నిండుకుండలా తలపిస్తున్నాయి. ఆదివారం కొంత తెరిప నివ్వడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సోమవారం తుఫాన్ ప్రభావం ఎక్కువగా కనబడు తుండడంతో ముందస్తుగా ఎంపిడిఒ, అధికారులు గ్రామ ప్రజల సమక్షంలో చెరువులను పరిశీలించారు. పెంచుపాడు పెద్ద చెరువు తూము పక్కన చిన్న లీకేజీని గుర్తించారు. చెరువు తెగితే మరువ ప్రవహించి మదన పల్లి పట్టణం పై ప్రభావం పడుతుందన్న ఉద్దేశ్యంతో అధికారులు ముందస్తుగా జాగ్రత్త చర్యలు చేపట్టారు.

రామాపురం: తుపాన్ ప్రభావంతో వర్షానికి దెబ్బతిన్న వరి పంటను సోమవారం కడపకు చెందిన వ్యవ సాయశాస్త్రవేత్తలు జాన్సన్, శ్రీనివాస్ ఆచారిలు పరిశీ లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యాన్ని ఎలాకాపా డుకో వాలని విషయంపై రైతు లకు, అధికారులకు సూచ నలు సల హాలు ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలిండియా రేడియో అధికారికి సన్మానం

ప్రజాశక్తి- కలకడ

తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా ఆలిండియా రేడియో అధికారి రజనీకాంత్‌రెడ్డి దంపతులు మండల పరిధిలోని గుట్టపల్లి సమీపంలోని వీరాం జనేయ స్వామి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం వినాయస్వామి ఆల యంలో పూజలు నిర్వహించారు. వీరిని సర్పంచుల సంఘం జిల్లాఅధ్యక్షులు చిదంబరెడ్డి దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో శర్మ పాల్గొన్నారు.

రేపు వార్షిక ప్రణాళికపై శిక్షణ

కలికిరి: వార్షిక ప్రణాళికపై ప్రభుత్వం నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయం సిబ్బంది, ప్రభుత్వ అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపిడిఒ గంగయ్య ఆదేశించారు. సోమ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మండల పరిషత్ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరంలో చేయవలసిన అభివృద్ధి పను లపై ప్రణాళికను తయారు చేసుకోవడానికి బుధవారం ఎంపిడిఒ కార్యాల యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు తప్ప నిసరిగా హాజరై అభివృద్ధి ప్రణాళిక పై అవగాహన పెంచుకోవాలని కోరారు.

తంబళ్లపల్లె: ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఒకరోజు గ్రామ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపి)పై శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపిపి అనసూయమ్మ, ఎంపిడిఒ ఆనంద్‌కుమార్ సోమ వారం సంయుక్త ప్రకట నలో తెలిపారు. జెడ్‌పి టిసిలు, ఎంపి టిసిలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు శిక్షణకు తప్పక హాజ రుకావాలని సూచించారు. 2023 -24 ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను రూపొం దించాల్సి ఉందని తెలిపారు.

పేరు మార్పు

అన్నమయ్య జిల్లా నందలూరు మండలం, నందలూరు బస్టాండ్ డోర్ నెంబర్ 2/27-4 కాపురస్తులు నల్బండ్ అన్వర్ బాషా గారి కుమారు డనైన నల్బండ్ షంసుద్దీన్ అను నేను ఈ దినం నుండి నల్బండ్ షంషుద్దీన్ గా పేరు మార్చుకొన్నాను.

సైన్స్ పరిజ్ఞానంతో మేధోసంపత్తి

ప్రజాశక్తి- లక్కిరెడ్డిపల్లి

సైన్స్ పరిజ్ఞానంతో ప్రతి విద్యార్థి మేధా సంపత్తిని పెంచుకోవచ్చని ఎంపిడిఒ వెంకటరమణారెడ్డి, ఎంఈఒ చక్రేనాయక్ పేర్కొన్నారు. సోమవారం మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. సైన్స్ ఎగ్జిబిషన్లో మండలంలోని దిన్నెపాడు, జాంద్రపల్లి, ఏపీ మోడల్ స్కూల్, కెజిబివి స్కూల్, కేవలంపల్లి లక్కిరెడ్డిపల్లి జడ్‌పి బాలుర బాలికల ఉర్దూ ప్రైవేటు పాఠశాలలు పాల్గొన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్లో విద్యార్థులు వారి మేర మేథోసంపత్తితో ప్రాజెక్టు పనులు చేశారు. అన్ని ప్రాజెక్టు పనులను ఎంపిడిఒ వెంకట్రాంరెడ్డి, ఎంఇఒ చక్రె నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంచుకొని భావిభారత శాస్త్రజ్ఞులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, విజయ వెంకటేశ్వర్లు, శివ శంకర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



సైన్స్ ఎగ్జిబిషన్ను పరిశీలిస్తున్న ఎంపిడిఒ, ఎంఇఒ

పంటల రక్షణపై రైతులకు సూచన



పంటలను పరిశీలిస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు

ప్రజాశక్తి -కలికిరి

జిల్లాలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన దెబ్బతిన్న పొలాలను సోమవారం కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ అధికారులు సందర్శించారు. రైతులు పొలంలో నిల్వ ఉన్న నీటిని తీసివేయాలని వారు సూచించారు. కోత దశలో ఉన్న వరి పైరు పై 5 కిలోల ఉప్పును 100 లీటర్ల నీటిలో కరిగించి ఆ ద్రావకాన్ని వరి కంకులు పై పిచికారి చేయడం వలన గింజలు మొలకెత్తకుండా ఉంటాయని తెలిపారు. వేరుశనగ రైతులు వర్షం నిలిచిన తరువాత హెక్సాకోనజోల్ 2 మి.లీ ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయడం ద్వారా మొదలు కుళ్ళు తెగులు, వేరుకుళ్ళు తెగుళ్ళను నివారించవచ్చునని తెలిపారు. మిరపలో కాపర్ ఆక్సీక్లోరైడ్ 3గ్రా లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళు తడిచేటట్లు పిచికారి చేయాలన్నారు. వర్షాలు ఆగిన తరువాత 13-0-45 10 గ్రా.లీటరు నీటికి కలిపి వివిధ పంటల్లో పిచికారి చేయడం వల్ల మొక్కలు త్వరగా కోలుకుంటాయని తెలిపారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త శ్రీనివాసులు, డా.వై. పీరు సాహెబ్, డా.కె.మాధురి, వ్యవసాయ సహాయ సంచాలకులు యం. వి.శ్రీకాంత్, వ్యవసాయ అధికారి మమతా రెడ్డి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు రైతులు పాల్గొన్నారు.

ప్రజలు అవగాహనతో మెలగాలి

ప్రజాశక్తి -నందలూరు

మాండూస్ తుఫాను జిల్లాలో ఇంకా రెండు రోజులు ఉంటు ందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, ప్రజలు అప్రమత్తతో ఉండాలని డాక్టర్ సృజన తెలిపారు. వర్షాలు అధికంగా కురుస్తున్న సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని తెలిపారు. వర్షాలు కురుస్తున్న వేళలో దోమలు విపరీతంగా పెరుగుదల జరుగుతాయని వాటి నివారణకు దోమతెరలు, దోమల నివారణకు సంబంధించి మందులు వాడాలని సూచించారు. అలాగే ఇంటి చుట్టుప్రక్కల నీరు నిల్వ ఉండకుండా చూడాలని కాలవల్లో ఉన్న ప్రదేశాల్లో వేస్ట్ ఆయిల్, ఫినాల్ వంటివి పిచికారీ చేసి దోమల నివారించుకోవచ్చని సూచించారు. తాగునీరు కాచి వడగట్టుకుని తాగాలని అన్నారు. కలుషిత నీరు తాగడం వల్ల నీళ్ల విరోచనాలు వంటి సమస్యలు ఎదురైనప్పుడు ద్రవపదార్థాలు తీసుకొని వాటిని నివారించుకోవాలని సూచించారు.

వర్షానికి దెబ్బతిన్న పంటలు

ప్రజాశక్తి -ములకలచెరువు

గతమూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలో దెబ్బతిన్న పంటలను సోమవారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. మండలంలోని కందుకూరు, మాద్దయ్యగారిపల్లి, మదు మూరు గ్రామాలలోని పంటలను ఎఒ ప్రేమలత పరిశీలించారు. తుఫాన్ ప్రభావం తక్కువగా ఉండటంతో తక్కువ స్థాయిలో మొక్కజొన్న పంట నష్టం జరిగిందని తెలిపారు. ఈ దురు గాలులకు టమోట పంట నేలరాలి నష్టం వాటిల్లిందన్నారు



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న విఆర్‌ఎలు

విఆర్‌ఒల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-సుండుపల్లి

మండల విఆర్‌ఒల అధ్యక్షుడు కృష్ణప్ప ఆధ్వర్యంలో రాష్ట్ర విఆర్‌ఒల సంఘం అధ్యక్షుడు భూపతి రాజు రవీంద్ర రాజు పిలుపు మేరకు మండల విఆర్ ఒ లతో కలిసి నల్ల బ్యాడిజి ధరించి మండల తహశీల్దార్ మహబూబ్‌చాంద్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం, ఆదివారం సెలవులు లేకుండా పని దినాలతో తీవ్రమైన పని ఒత్తిడి, ఆంక్షలు తక్కువసమయంలో ఎక్కువపని చేయవలసి రావడం బాధాకరం అన్నారు. పని ఒత్తిడి ఎక్కువ అయినందున ఇటీవల నెల్లూరు శ్రీకాకుళంలలో విఆర్‌ఒలు పని ఒత్తిడి ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. విఆర్‌ఒల సమస్యలు పరిస్కారం చేసేవరకు ఆందోళన సమ్మె చేస్తావని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వి ఆర్‌ఒల మండల ఉపాధ్యక్షుడు సంజీవ, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

అర్జీదారులకు అన్నదానం


ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రామాపురం స్టోన్ క్రషర్స్ అసోసియేషన్ సౌజన్యంతో సోమవారం కలెక్టరేట్, ఎస్‌పి కార్యాలయాలకు వచ్చిన అర్జీ దారులు, ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం వస్తున్న ప్రజల సౌకర్యార్థం దృష్ట్యా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏర్పాటు చేశారు. నాణ్యమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తుండడంపై అర్జీదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

హౌసింగ్ ఎఇగా అమర్‌నాథ్ బాధ్యతలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల గృహ నిర్మాణ శాఖ ఎఇగా సి.అమర్నాథ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎఇ వెంకటరెడ్డి కురబలకోటకు బదిలీ కాగా గుర్రంకొండలో పనిచేస్తున్న ఎఇ అమర్నాథ్ మదనపల్లి హౌసింగ్ డిఇఇ రామస్వామి రెడ్డిని కలసి జాయినింగ్ రిపోర్ట్ ను అందించారు. అనంతరం నిమ్మనపల్లి గృహ నిర్మాణ శాఖ కార్యాలయానికి వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలపరిధిలో జరుగుతున్న జగనన్న పక్కా గృహ నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిరుపేదలైన అర్హులైన వారికి ఇళ్ల మంజూరును చేస్తామని పేర్కొన్నారు. స్థానిక సిబ్బంది సహకారంతో సకాలంలో లబ్ధిదారులు చేత గృహ నిర్మాణాలను పూర్తి చేయిస్తామని తెలిపారు.



అంగన్వాడీ కేంద్రానికి భూమిపూజ చేస్తున్న సూపర్వైజర్ లలితమ్మ

అంగన్వాడీ భవనానికి భూమిపూజ

ప్రజాశక్తి-సుండుపల్లి

మండలంలోని సుండుపల్లె గ్రామ పంచాయతీలో వెంగమా రాజుగారిపల్లెలో ఎంఇఒ ఆధ్వర్యంలో సూపర్వైజర్ లలితమ్మ, అంగన్వాడీ కార్యకర్త బండి శ్రీదేవిలు అంగన్వాడీ కేంద్రానికి భూమిపూజ చేశారు. సచివాలయం-1, సచివాలయం-2 అసిస్టెంట్ ఇంజినీర్లు కొలతలు అనంతరం జెసిబితో గుంతలు తీశారని సూపర్వైజర్ తెలిపారు. కార్యక్రమంలో మండల ఇంజినీర్ నాగరాజ, సచివాలయం మహిళాపోలీస్ అంజలి, అసిస్టెంట్ ఇంజినీర్లు నాగరాజానాయక్, అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్ పాల్గొన్నారు.

వరి పంటకు తీవ్ర నష్టం

ప్రజాశక్తి -నందలూరు

నందలూరు మండలంలోని చాలా గ్రామాల్లో మాండుస్ తుఫాను తో రైతులు నష్టపోయారని వ్యవసాయ సహాయకురాలు సి. పుష్పాంజలి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంట మండలంలో చాలా చోట్ల వర్షాలు కి నీటిమనగి పోయిందని అన్నారు. నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీలోని సచివాలయం 3 పరిధిలోని నీట మునిగిన వరి పంటను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించామని ఆమె తెలిపారు. దెబ్బతిన్న వరి పంటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు రైతులకు తెలిపామని అన్నారు.

నేడు అభివృద్ధిపై సమావేశం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పైన సర్పంచులకు, ఎంపిటిసిలకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ప్రకాశం ఒక ప్రకటనలో తెలిపారు.

నష్టపరిహారం వచ్చేలా చర్యలు చేపడతా

ప్రజాశక్తి- పుల్లంపేట

మండల పరిధి లోని కొత్తపేట, పుత్త నవారిపల్లి పం చాయతీలలో మండల అధ్యక్షుడు ముద్ద బాబుల్ రెడ్డి మండలాధికారులతో పర్య టన చేశారు. మాం డూస్ తుఫాన్ ప్రభావంతో ఈరెండు గ్రామాలలో మగ్గాలలోకి వర్షపు నీరు చేరి పాడైన మగ్గాల బాధిత కుటుం బాలకు పరామర్శించారు. వారికి తక్షణ సాయం అందేలా చర్యలు చేపడతానని ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రకాశం, ఎఒ కాన్, నలిని కాంత్ రెడ్డి, ఎంపిటిసి సుబ్బరాయుడు, కొత్తపేట సర్పంచ్ మణికంఠ, పంచాయతీ సెక్రటరీలు గిరి బాలాజీ పాల్గొన్నారు.

శాస్త్రవేత్తలు ఒకప్పటి విద్యార్థులే

ప్రజాశక్తి - రాయచోటి

ప్రస్తుత శాస్త్రవేత్తలంతా ఒకప్పటి పాఠశాల విద్యార్థులేనని పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కన్వీనర్ కొండూరు శ్రీనివాసరాజు అన్నారు. మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజిక్స్ లెక్చరర్ కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ సైన్స్ పట్ల సానుకూల దృక్పథంతో అన్వేషిస్తేనే కొత్త కొత్త ఆవిష్కరణలు జరుగుతాయని చెప్పారు. అనంతరం లెక్చరం మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. మంచి మంచి నమూనాలను ప్రదర్శించి జిల్లా స్థాయి పోటీలకు స్థానం సంపాదించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇలాంటి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఆవిష్కరణలను కనిపెట్టాలన్నారు. పట్టణంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల నుంచి వచ్చిన 120 మంది విద్యార్థులు 5 విభాగాలలో 60 నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో చిన్నమండెం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రమేష్, మాసాపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ రెడ్డి, మహమ్మద్ హాసిమ్, సైన్సు ఉపాధ్యాయులు ఆంజనేయులు, రాజేంద్రప్రసాద్, కృష్ణయ్య, సుబ్బయ్య, వాలూ నాయక్, మొహమ్మద్ అఖాన్, తోఫిక్, ఇందిరా ప్రియదర్శిని, ప్రశాంతి, పద్మజ పాల్గొన్నారు.

వరి పంటను ధ్వంసం చేసిన అడవి పందులు

రామాపురం : మండలంలోని రాచపల్లి పంచాయతీ కొలిమివాండ్లపల్లి చెందిన మదనపల్లి గంగిరెడ్డికి చెందిన వరి పంటను ఆదివారం రాత్రి అడవి పందులు ధ్వంసం చేశాయని పేర్కొన్నారు. వరి పంట సాగు ఎకరాకు రూ.30 వేలు పైనే ఖర్చుపెట్టి పంట సాగు చేశానని చెప్పారు. పంట చేతికి వచ్చే సమయానికి అడివి పందులు తమ పంటపై దాడి చేసి పూర్తిగా నాశనం చేశాయని వాపోయారు. సంబంధిత అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకొని నష్టపోయిన వరిపంట రైతును ఆదుకోవాలని కోరారు. గ్రామవిఆర్‌ఒఅడవి పందులు ధ్వంసం చేసిన వరి పంటను పరిశీ లించారు.

విగ్రహం తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

సుండుపల్లి : జిల్లా కేంద్రం రాయచోటిలోని తహశీల్దారు కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని మాలమహానాడు రాష్ట్రకార్యదర్శి కె.వి.రమణయ్య పేర్కొన్నారు. సోమవారం ప్రజాసంఘాల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం బాధకరమని అన్నారు. తొలగించిన విగ్రహాన్ని అదే స్థానంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డి.వి.రమణయ్య ప్రదీప్, సంపత్ పాల్గొన్నారు.

వారంలో సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-పుల్లంపేట

స్పందనలో వచ్చే ప్రజా ఫిర్యాదులను వారంరోజుల్లో పరిష్కరిస్తామని తహశీల్దార్ నరసింహకుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలను వెంటనే సంబంధిత అధికారులకు పంపి వారం రోజుల్లోపే అర్జీదారులకు న్యాయం చేస్తున్నామని చెప్పారు. గత వారం వచ్చిన మూడు అర్జీలను ఈ సోమవారం నాటికి పరిష్కరించినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారంలో తహశీల్దార్ పనితీరుపై మండల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న పశువర్ధక శాఖ డిడి శ్రీనివాసులు

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి -వీరబల్లి

సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్లు విధులు సక్రమంగా నిర్వహిం చకపోతే చర్యలు తప్పవని పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు హెచ్చరించారు. మండలంలోని ఆర్‌బికె కేంద్రాలను సోమవారం ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల ఆర్‌బికెలను పరిశీలిం చగా గుర్రప్పగారిపల్లి, సానిపాయి, పెద్దివీడు, సోమవరం, దిగురాచపల్లి, గ్రామాల్లో సిబ్బంది విధుల్లో లేకపోవడంతో వారికి మెమోలు ఇస్తున్నట్లు చెప్పారు. పశువులకు వచ్చే ముద్ద చర్మవ్యాధి, తుఫాను కారణంగా పశువులకు వచ్చే వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. గని కృత పథకమును పశువుల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం కింద పేయ దూడల కోసం రాయితీపై సూదులు వేయిస్తామని చెప్పారు. రైతులు కేవలం రూ. 500 చెల్లిస్తే ప్రభుత్వం రూ.850 వెచ్చించి సూదులు వేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గోపాల్ మిత్ర రవి పాల్గొన్నారు.

బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

ప్రజాశక్తి-కడప అర్బన్

కేంద్ర ప్రభుత్వం వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు గుడిమె జయరాజు పేర్కొన్నారు. సోమవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పరిశపోగు శ్రీనివాసరావు ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, నగర అధ్యక్షులు బి.సురేష్, పి.ఓబులేసు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వాలంటీర్ దుర్మరణం

ప్రజాశక్తి-రామాపురం



ప్రమాదంలో మృతి చెందిన వాలంటీర్ శివారెడ్డి

కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ చింతల వండ్లపల్లి క్రాస్ రోడ్డు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐచర్ వాహనాన్ని స్కూటర్ ఢీకొని వాలంటీర్ శివారెడ్డి(28) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, ఆయన సతీమణి హర్షిత తీవ్రంగా గాయపడినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామపురం మండలం నల్లగుట్టపల్లి పంచాయతీ కొత్తపల్లి చెందిన సూరంశివారెడ్డి వాలంటరీగా పనిచేస్తున్నాడు. ఆయన సతీమణి హర్షిత రాయచోటిలోని శ్రీసాయి ఇంజనీరింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతోంది. రోజులాగే కళాశాలకు వదిలిపెట్టేందుకు ఇంటి వద్ద నుంచి ఎపి39 5686 నెంబర్ గల దిచక్రవాహనంలో బయలుదేరారు. మార్గమధ్యలో చింతల వాండ్లపల్లి క్రాస్ రోడ్ వద్దకు రాగానే ముందు వెళ్తున్న టిఎన్88ఎఫ్ 8356 నెంబర్ గల ఐచర్ వాహనాన్ని స్కూటర్ వెనుక వైపున ఢీకొంది. ప్రమాదంలో శివారెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా ఆయన సతీమణి హర్షితకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని పరిశీలించారు. అదే రహదారిలో వెళుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రమాద స్థలానికి చేరుకొని గాయపడిన హర్షితను పరామర్శించి చికిత్సనిమిత్తం తన వాహనంలోనే ఆస్పత్రికి తరలించారు. మృతుడిని శవపరీక్ష నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి -ములకలచేరువు

యువతి అదృశ్యంపై కుటుంబ సభ్యులు ములకలచెరువు పోలీసులు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని గూడుపల్లి పంచాయతీలోని ఓ గ్రామానికి చెందిన యువతి(16) కర్ణాటక రాష్ట్రం చింతామణిలోని అమ్మమ్మ ఇంట్లో ఉంటూ ఇంటర్ చదువుతోంది. గత నెల 27న యువతి స్వగ్రామానికి వచ్చింది. ఈ నెల రెండున యువతి కనిపించకుండా పోయింది. సాదిక్ అనే యువకుడు తమ కుమార్తె వెంటపడుతున్నట్లు తెలిసిందని, తమకు అతనిపై అనుమానం ఉందని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఐదుగురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

26 దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు, కెవి పల్లె మండలాల్లో వేర్వేరుగా ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ఐదుగురు స్మగ్లర్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 26 ఎర్రచందనం దుంగలను, ఓ స్కార్పియో వాహనం, పల్సర్ బైక్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌పి హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రైల్వేకోడూరు మండలం చిట్రా రాజుగారిపల్లి సమీపంలో అక్రమంగా దుంగలు తరలిస్తున్న కొండయ్య, సుబ్ర హ్మణ్యం, నవీన్ అనే ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లను అదుపులోకి తీసు కున్నామని చెప్పారు. వారి వద్ద నుంచి 10 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోగా సురేష్ అనే వ్యక్తి పరారీ ఉన్నాడని చెప్పారు. కెవి పల్లె మండలంలోని చింతమాకులపల్లె వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఓ స్కార్పియో వాహనం, ఫల్సర్ బైక్ రాగా పోలీసులు ఆ వాహనాలను ఆపేందుకు ప్రయత్నించగా ఆపకుండా వెళ్లారు. పోలీసులు ఆ వాహనాలను వెంబడించి పట్టుకొని తనిఖీ చేయగా స్కార్పియో వాహనంలో 16 ఎర్రచందనం దుంగలు ఉన్నాయన్నారు. దుంగలను, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కెవి పల్లె మండలం గువ్వలగూడెంకు చెందిన చిరసాని పురుషోత్తంరెడ్డి అలియాస్ బాబురెడ్డి, తమిళనాడు రాష్ట్రం తిరుణ్ణామలైకు చెందిన మురగేశన్ వేలు అనే ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. తమిళనాడుకు చెందిన ఉల్లగనాధన్, శివ కుమార్, తిరుపతికి చెందిన ధన అనే ముగ్గురు స్మగ్లర్లు పరారీ అయ్యారని ఎస్‌పి వివరించారు. పరారైన స్మగ్లర్ల కోసం ముమ్మరంగా గాలి స్తున్నామన్నారు. రెండు కేసుల్లో చాకచక్యంగా వ్యవహరించి స్మగ్లర్లను అరెస్ట్ చేసిన రాయచోటి, రాజంపేట డీఎస్పీలు శ్రీధర్, శివభాస్కర్ రెడ్డి, సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



మాట్లాడుతున్న ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు





చాపాడు : ఖాదర్‌పల్లెలో నేలకొరిగిన వరి

ఎన్నాళ్లకెన్నాళ్లకు?!

- రూ.8,800 కోట్లతో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు
- జెఎస్‌డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్‌కు అప్పగింత
- సోమశిల దగ్గర హైడ్రో స్టోరేజీ పరిశ్రమ



ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎట్టకేలకు ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. సోమవారం విజయవాడలో ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర పెట్టుబడుల ప్రమోషన్‌బోర్డు నుంచి ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రూ.8,800 కోట్లతో జెఎస్‌డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించినట్లు సమాచారం. మొదటి దశ కింద రూ.3,300 కోట్లతో ఏడాదికి మిలియన్ టన్నుల ఉత్పత్తులు, రెండవ విడత కింద మూడు మిలియన్ టన్నుల ఉత్పత్తుల టర్నోవర్ చేయనుంది. 2007లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సర్కారు జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని చిటిమిటిచింతల సమీపంలో 10,800 ఎకరాలతోపాటు మరో నాలుగు వేల ఎకరాల విమానాశ్రయ భూముల్లో రూ.20 వేల కోట్లతో 30 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో బ్రహ్మణీ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్ అకాల మరణానంతరం బ్రహ్మణీ యాజమాన్యాన్ని కోర్టు కేసులు చుట్టుముట్టడంతో మూలనపడింది. అనంతరం ముఖ్యమంత్రులుగా వచ్చిన రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి ఉక్కుపరిశ్రమ ఏర్పాటు అంశాన్ని నిర్లక్ష్యం చేయడంతో అటకెక్కడం తెలిసిందే. అనంతరం 2014 రాష్ట్ర విభజన సందర్భంగా రాష్ట్ర విభజన హక్కు చట్టంలో అప్పటి యుపిఎ సర్కారు పేర్కొన్న విధంగా ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాల్సి ఉంది. 2014 సార్వత్రిక ఎన్నికల్లో యుపిఎ ఓటమి పాలు కావడంతో కేంద్రంలో ఎన్‌డిఎ, రాష్ట్రంలో టిడిపి సర్కారు ఏర్పడింది. అప్పటి టిడిపి సర్కారు నాలుగేళ్ల నిర్లక్ష్యానికి వెరసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సాంకేతిక కారణాలు, లాభదాయకత కాదనే పేర్లతో మూలన పడేసింది. 2019 సార్వత్రిక ఎన్నికల ముంగిట 2018 డిసెంబర్ 27న ముఖ్యమంత్రి చంద్రబాబు సర్కారు జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం కంబాలదిన్నె సమీపంలో రూ.18 వేల కోట్ల వ్యయంతో 30 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో కూడిన రాయలసీమ స్టీల్ కార్పొరేషన్ పేరుతో శంకుస్థాపన చేసింది. 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో వైసిపి అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో ఉత్పత్తిని ప్రారంభిస్తామని హామీనిచ్చిన సంగతి తెలిసిందే. 2019 డిసెంబర్ 23న ముఖ్యమంత్రి హోదాలో వైఎస్ జగన్ రూ.15 వేల కోట్లతో 20 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో జమ్మలమడుగు మండల పరిధిలోని సున్నపురాళ్లపల్లి దగ్గర మూడు వేల ఎకరాల్లో మరోసారి శంకుస్థాపన చేశారు. పరిశ్రమ ఏర్పాటును విస్మరించారు. మూడేళ్ల అనంతరం సిపిఎం, సిపిఐ అనుబంధ ప్రజా సంఘాలు పాదయాత్ర, బైక్‌జాతాలు చేపట్టడంతో ప్రభుత్వంలో కదలిక వచ్చింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆగమేఘాల మీద స్పందించి ఎస్‌ఐపిబి సమావేశాన్ని ఏర్పాటు చేసి జెఎస్‌డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్ కంపెనీ రెండు దశల్లో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం వరకు బాగానే ఉంది. ఆచరణ ఎప్పుడు అనేదే తేలాల్సి ఉంది. అయితే జెఎస్‌డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్ ఎప్పుడు పనులు చేపడుతుంది, ఎప్పటికికి ముగించి ఉక్కు ఉత్పత్తులను ఎప్పుడు ఉత్పత్తి చేస్తుందో వేచి చూడాల్సి ఉంది. సోమశిల రిజర్వాయర్ ఆవరణంలో హైడ్రో స్టోరేజీ పరిశ్రమ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఏదేమైనా జిల్లాలో ఉక్కు పరిశ్రమ, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు కారణంగా 25 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి, మరో లక్ష మందికి పరోక్ష ఉపాధి లభించనున్నట్లు తెలుస్తోంది.

రైతులను ముంచిన తుపాను

- 28,592 ఎకరాల్లో పంట నష్టం
- బుడ్డశనగ, వరి, మినుముపై అధిక ప్రభావం
- 134 గ్రామాలపై తీవ్ర ప్రభావం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప జిల్లాపై మాండూస్ తుఫాన్ పంజా విసిరింది. జిల్లాలోని 36 మండలాల పరిధిలోని 20 మండలాల్లోని 134 గ్రామాల్లో 28,592.5 ఎకరాల్లో పంటలు, 12 మండలాల పరిధిలోని 242 మంది రైతులకు సంబంధించిన పండ్ల తోటలు నేలకొరగాయి. అత్యధికంగా 22,588 ఎకరాల్లో బుడ్డశనగ, 2,140 ఎకరాల్లో వరి, 1,857 ఎకరాల్లో మినుములు, 1,340 ఎకరాల్లో మొక్కజొన్న, 1417.5 ఎకరాల్లో జొన్న, 35 ఎకరాల్లో చామంతి, 140 ఎకరాల్లో వేరుశనగ, 42.5 ఎకరాల్లో పొద్దుతిరుగుడు, 67.5 ఎకరాల్లో గ్రీన్‌మెన్యూర్ పంటలు దెబ్బతిన్నాయి. వీటిలో వరి పంట కోత దశలోనూ, బుడ్డ శనగ పూత దశ లోనూ, జొన్న పూత, పిందెదశలో, మినుములు కోతదశలో ఉండడంతో దిగుబడులపై గణనీ య ప్రభావం చూపించే అవకాశం ఉంది. జిల్లా వ్యవసాయశాఖ 33 శాతం మేరకు దెబ్బతిన్న పంటలను ఎన్యూ మరేషన్ చేసిన అనంతరం పంట నష్టం వివరా లను వెల్లడించే అవకాశాల నేపథ్యంలో రైతాంగం నిండా మునుగుతోంది. మంగ ళవారం కూడా తుఫాన్ ప్రభావం కొనసాగుతున్న సంకేతాల నేపథ్యంలో ఏమే రకు పంటనష్టం వాటిల్లనుందో తేలాల్సి ఉంది.

408 ఎకరాల్లో పండ్ల తోటలకు నష్టం

జిల్లాలోని 408.5 ఎకరాల్లో పండ్లతోటలకు నష్టం వాటిల్లింది. జిల్లాలోని లింగాల, బి.మఠం, కలసపాడు, పోరుమామిళ్ల, బి.కోడూరు, చెన్నూరు, ఒంటిమిట్ట, కడప, చాపాడు, మైదుకూరు, సిద్ధవటం, గోపవరం మండలాల్లోని 242 మంది రైతులకు సంబ ఓధించిన పండ్లతోటలు నేలకొరిగాయి. అరటి, టమోటా, ఉల్లి, కాకర, మొదలగు పంటలకు పెద్దఎత్తున నష్టం వాటిల్లింది. ఈలెక్కన జిల్లా వ్యాప్తంగా రూ.30.44 లక్షల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక నివేదికలో గుర్తించడం గమనార్హం.

ఎంఎల్‌హెచ్‌పి బదిలీల ప్రక్రియ 14కు వాయిదా

జాబితా ప్రకటనలో వైఫల్యం - 450 మందికి తప్పనితిప్పలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎంఎల్‌హెచ్‌పి (మల్టీలెవల్ పర్సస్ (ప్రొవైడర్స్) ఉద్యోగుల బదిలీలు వాయిదా చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాయలసీమలోని కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల నుంచి సుమారు 450 మంది ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగులు బదిలీలు చేయాల్సి ఉంది. ఎనిమిది జిల్లాలకు చెందిన ఒకటి నుంచి ఐదు బ్యాచ్‌లకు చెందిన ఎంఎల్‌హెచ్‌పిలు డిఎంహెచ్‌ఒ కార్యాలయానికి చేరుకున్నారు. సోమవారం ఉద యం 9.30 గంటల నుంచి బదిలీల జాబితాను ప్రకటించాల్సిన అధికారులు సాయంత్రం 4.30 గంటల వరకు ప్రకటించకపోవడం వల్లే వాయిదా వేయడానికి కారణమనే విమర్శ పెద్దఎత్తున వినిపిస్తోంది. రాత్రి ఏడు గంటల సమయంలో మరో 14 ఖాళీలు వచ్చాయనే కారణంతో ఈ నెల 14వ తేదీకి బదిలీలను వాయిదా వేసినట్లు ఉన్న ఫళంగా ప్రకటించడం ఏమిటనే వాదన వినిపిస్తోంది. ఎన్నో వ్యయప్రయాసల కోర్చి వస్తే 100 మంది ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగులను బదిలీలు చేసిన అనంతరం మొత్తం బదిలీలను వాయిదా వేసినట్లు ప్రకటించడం పట్ల ఆగ్రహం వ్యక్తమవుతోంది. మాండూస్ తుపాన్ కారణంగా కురుస్తున్న జోరు వానలో చంటిబిడ్డలతో బదిలీల సమాచారం నిమి త్తం వచ్చిన ఎంఎల్‌హెచ్‌పిలు రాయలసీమ జిల్లాల సరిహద్దులను దాటుకుని వచ్చి, ఇంతలోనే స్వగ్రామాలకు వెళ్లడానికి ఎంత ఇబ్బంది పడాల్సి వస్తుందో అధికారులు అర్థం చేసుకోకపోవడం విడ్డూరంగా ఉందనే వాదన వినిపిస్తోంది. దీనిపై రీజినల్ డైరెక్టర్‌ను ఫోన్‌లో సంప్రదించగా ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగుల బదిలీల జాబితా ఉన్న ఫళంగా పెరుగు తున్న కారణంగా వాయిదా వేయాల్సి వచ్చిందని పేర్కొనడం గమనార్హం.



బదిలీల కౌన్సెలింగ్‌కు హాజరైన ఉద్యోగులు

మాండూస్ ప్రభావిత ప్రాంతాలపై దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

జిల్లాలో మాండూస్ తుపాను ప్రభావిత ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పంటలు, ఆస్తి నష్టం వివరాలను తక్షణమే సిద్ధం చేసి నివేదించాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నుంచి జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబందిత శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎక్కడైనా అత్యవసర సహాయక చర్యలు అవసరమైతే అధికారులు తక్షణమే స్పందించడంతో పాటు ధిక వర్షాల ధాటికి దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, బోర్లు, విద్యుత్ మోటార్లు, విద్యుత్ స్తంభాలు, మంచినీటి సరఫరా వ్యవస్థ తదితర వాటిని తక్షణమే పునరుద్ధరించాలని చెప్పారు. జనజీవనానికి ఎలాంటి ఆటంకం కల్గకుండా ఆర్ అండ్‌బి, పిఆర్, ఆరడబ్ల్యుఎస్, విద్యుత్ శాఖల అధికారులు వెంటనే సాధారణ స్థితికి తీసుకు రావాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి అంటు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువుల వద్ద నీటి మట్టాలపై ఇరిగేషన్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు, విఆర్‌ఒలు, గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా జిల్లా కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్ల వారీగా ఏర్పాటు చేయిన కంట్రోల్ రూముల నెంబర్లను ప్రజలకు తెలియజేయాలన్నారు.

బ్రౌన్ జీవితం విద్యార్థులకు ఆదర్శం : విసి

కడప అర్బన్ : ఆంగ్లేయ ఉద్యోగిగా తెలుగు నేలపై అడుగుపెట్టి తెలుగు నేర్చుకుని, తెలుగు భాషా సాహిత్యాలకు ఎనలేని సేవ చేసిన బ్రౌన్ జీవితం విద్యార్థులకు ఆదర్శమని యోగి వేమన విశ్వవిద్యాలయం విసి మునగల సూర్యకళావతి పేర్కొన్నారు. వైవీయూ ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ 139వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ముగింపు సమావేశం నిర్వహించారు. సి.పి.బ్రౌన్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతల్కెన విద్యార్థులకు అతిథులు బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శ్రీనివాస్, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహామండలి సభ్యులు షేక్. హుస్సేన్ సత్యాగ్ని, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బాధ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మానవ హక్కులను పరిరక్షించాలి

కడప : మానవ హక్కులను ప్రభుత్వాలే పరిరక్షించాలని స్టెప్ సిఇఒ సి.సాయి గ్రేస్ అన్నారు. రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ(స్టెప్) ఆదేశాల మేరకు సోమవారం శ్రీ వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల, పీజీ కళాశాలలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం స్టెప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్.నాగమణి మాట్లాడుతూ హక్కులను ఎవరూ గౌరవించడం లేదన్నారు. మానవహక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ పి.మస్తాన్‌జి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

శ్రీహరి డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి ఆడిటింగ్

కడప : నగరంలోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్‌సిసి ఆడిటింగ్ నిర్వహించారు. 5(ఎ)జిబిఎన్ ఆఫీసర్ కమాండెంట్ మేజర్ మాంగయ్ కార్యక్రమానికి హాజరుకాగా ఆమెకు కళాశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, సిటిఒ ఆఫీసర్ అనంత్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేజర్ మాంగయ్ ఎన్‌సిసి క్యాడెట్స్ ఎన్‌రోల్‌మెంట్ ఆడిటింగ్ చేశారు. అనంతరం హోమర్ క్యాంప్స్ చేసిన క్యాడెట్స్‌ను కలిసి వారిని అభినందించారు. ఎన్‌సిసి వల్ల ఉపయోగాలు, 'సి' సర్టిఫికేట్ వల్ల రిజర్వేషన్ ఉంటుందని తెలియజేశారు.



ఆఫీసర్‌కు స్వాగతం పలుకుతున్న కరెస్పాండెంట్

ప్రతులు ఆవిష్కరణ

కడప : ఈనెల 17న నిర్వహించే బిసి భవన నిర్మాణ శంకుస్థాపన ప్రారంభోత్సవ ప్రతులను సోమవారం వైసిపి జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు బంగారు నాగయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భత్తల లింగమూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద నాగరాజు, ప్రధాన కార్యదర్శి కొప్పుల శివ యాదవ్, మహిళా అధ్యక్షురాలు వల్లూరు నారాయణమ్మ, పస్తం అంజి, ధనలక్ష్మి, జయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు ఖాదర్బాషా, మధుసూదన్ రావు, గంగయ్య, శ్రీనివాసులు, వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు.

బాధితులను ప్రభుత్వమే ఆదుకోవాలి

పోరుమామిళ్ల టౌన్ : మాండూస్ తుపాన్ ధాటికి చేతికందిన పంటలు నాశనమయ్యాయని, ప్రభుత్వమే బాధిత రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ డిమాండ్ చేశారు. మాండూస్ తుపాన్ ప్రభావితం వల్ల నెల్లూరు, రాయలసీమ ప్రాంతాలలో అనేక మండలాలలో, వేల ఎకరాలలో మిర్చి, అరటి, పత్తి , వరి లాంటి 30 రకాల పంటలు నీట మునిగి, కొన్ని చేతికి వచ్చిన పంటలు దెబ్బతిన్నాయని, అధికారులు వెంటనే నష్టం అంచనా వేసి పరిహారం అందించాలని కోరారు.

జమ్మలమడుగు - ముద్దనూరు రాకపోకలు బంద్

ప్రజాశక్తి- జమ్మలమడుగు రూరల్

గండికోటపైభాగంలో అధికంగా కురుస్తున్న వర్షాలకు జలాశయానికి అధిక మొత్తంలో వరద చేరుతోంది. దీంతో అధికారులు ముందస్తుగా జమ్మలమడుగు-ముద్దనూరు పెన్నా నదిపై ఉన్న అప్రోచ్ రోడ్డును 20 మీటర్లు మేర తొలగించి రాకపోకలు బంద్ చేశారు. మైలవరం నుంచి పెన్నానదికి 6 క్యూసెక్కుల నీరు సోమవారం సాయంత్రం ఆరు గంటలకు విడుదల చేశారు. గత ఏడాది తెగిపోయిన వంతెనను ఇప్పటికి పూర్తి చేయని విషయం తెలిసిందే. వర్షాలు వచ్చిన ప్రతిసారీ పెన్నా పరివాహక ప్రజలు రాకపోకలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే మూడు సార్లు కొట్టుకుపోయిన పెన్నా అప్రోచ్ రోడ్డును చూసి 16 గ్రామాల ప్రజలకు ఇదేం ఖర్మ అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాల వల్ల గండికోట జలాశయానికి భారీగా చేరుతున్న వరద నీరు వస్తుంది. ప్రస్తుతానికి గండికోటలో 26.35 టిఎంసిలు, మైలవరంలో 5.947 టిఎంసిల నీరు ఉంది. అధికారులు మాట్లాడుతూ ఇప్పటికే బ్రిడ్జికి సంబంధించిన పనులను వేగవంతం చేశామని పిల్లర్లపై దిమ్మెలు ఎత్తడానికి కింద గ్రావెల్తో సిద్ధం చేశామని చెప్పారు. ప్రస్తుతానికి 8వేల క్యూసెక్కులు గండికోట జలాశయానికి వరద రావడం అక్కడ నుంచి కిందికి అదే ఫ్లో కొనసాగుతుందని పేర్కొన్నారు. అప్రోచ్ రోడ్డులో రెండు చోట్ల ఇదివరకే మూడు పర్యాయాలు తెగిపోయిందని చెప్పారు. మళ్ళీ కొట్టు కుపోయే ప్రమాదముందని, మరమ్మతులు చేసేందుకు రెండు నుంచి మూడు రోజులు పాటు సమయం పడుతుందని పేర్కొన్నారు. ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరగా రోడ్డు వేసేందుకే కృషి చేస్తున్నామన్నారు. బ్రిడ్జి పనులకు ప్రభుత్వం అనుమతులు వచ్చాయని వారు తెలిపారు. ఇంకెన్ని రోజులకు అప్రోచ్ రోడ్డు పునః ప్రారంభిస్తారని 16 గ్రామాల ప్రజలు ఎదురు చూస్తున్నారు. అప్రోచ్ రోడ్డును జమ్మలమడుగు అర్బన్ సిఐ సదాశివయ్య, జాతీయ రహదారి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజి నీరింగ్ సురేంద్ర నాథ్ రెడ్డి పరిశీలించారు.



జెసిబి సాయంతో రాకపోకలు బంద్ చేయిస్తున్న అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

ఎకరాకు రూ.25 వేలు చెల్లించాలి : సిపిఎం

ప్రజాశక్తి - కడప అర్బన్

తుపాన్ బాధిత రైతులకు ఎకరాకురు రూ.25 వేలు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం పాత బస్టాండులోని సిపిఎం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మాండూస్ తుపాన్' బాధిత రైతుల వద్దకు జిల్లా రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నష్టాన్ని అంచనా వేయాలని చెప్పారు. మామిడి, వరి, శనగ పత్తి, పసుపు, అరటి, బొప్పాయి, పూల తోటలు, ఉద్యానవన తోటలు జిల్లాలోని 36 మండలాలలో సాగు చేసిన పంటలకు తీవ్ర నష్టం వాట్లిందని పేర్కొన్నారు. 9 మండలాలలో సర్వస్వం కోల్పోయారని, దీని ప్రభావం 89 గ్రామాలలో పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కలెక్టర్ వెంటనే స్పందించి అధికారులను క్షేత్ర స్థాయి సహాయ పర్యటనలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ప్రతి గంటకూ జిల్లా నలుమూలల నుంచి ¯ కలెక్టరేట్‌కు సమాచారం అందించేలా కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నేరుగా కలెక్టరే రోజూ మాండూస్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలోని రైతులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. కడప కలెక్టర్ ఆఫీస్ ఎదుట బాధిత రైతుల తో సిపిఎం జిల్లా కమిటీ ప్రత్యక్ష ఆందోళనకు దిగుతుందని తెలిపారు. సమావేశంలో కార్యదర్శి వర్గ సభ్యులు ఐ.ఎన్. సుబ్బమ్మ, ఎ.రామ్మోహన్, బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు బి.దస్తగిరి రెడ్డి, వి. అన్వేష్ పాల్గొన్నారు.

ఎస్‌ఐ, కానిస్టేబుళ్ల పరీక్ష గడువు పెంచాలి


కడప అర్బన్ : ఎస్‌ఐ, కానిస్టేబుల్ ఉద్యోగుల సంఖ్యను, అభ్యర్థుల వయోపరిమితిని, పరీక్ష సమయం గడువు పెంచాలని డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని, వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు .సోమవారం కలెక్టరేట్‌లో స్పందనలో డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంవత్సరమూ 6,700 ఎస్‌ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆ హామీ ప్రకారం మూడు సంవత్సరాలకు 20,100 పోస్టు విడుదల చేయాల్సి ఉందని చెప్పారు. ఎస్‌ఐ కానిస్టేబుల్ ఉద్యోగాలను 6,500 నుంచి 21 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. పరీక్ష సమయాన్ని కనీసం 3నెలలకు పెంచాలని కోరారు. **అక్రమ అరెస్టులు దారుణం** ఎస్‌ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల నోటిఫికేషన్లలో ఉద్యోగాల సంఖ్య , వయోపరిమితి పెంచాలని,పరీక్ష సమయం గడువు పెంచాలని కోరుతూ విజయవాడలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న నిరుద్యోగులను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని డైవైఎఫ్‌ఐ నాయకులు పేర్కొన్నారు. నాయకులను పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించడాన్ని ఖండిస్తున్నామని వాపోయారు.

విఆర్‌ఒలకు పనిభారం తగ్గించాలి

అట్లూరు : విఆర్‌ఒలు పనిభారంతో సతమతమవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వెంటనే తగ్గించాలని గ్రామ రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న విఆర్‌ఒలు మధ్యాహ్న భోజన విరామ సయంలో నిరసన తెలియజేశారు. తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విఆర్‌ఒల సంఘం మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెవెన్యూ శాఖలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యలో వారిదిగా విఆర్‌ఒలు కీలకంగా పనిచేస్తున్నారని చెప్పారు. సెలవు, పండుగ రోజుల్లో విఆర్‌ఒలకు విధులను కేటాయించరాదని పేర్కొన్నారు. ఇతర శాఖల పనులు అప్పగించడం దారుణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో విఆర్‌ఒలు షేక్. దస్తగిరి. వెంకటసుబ్బమ్మ. పాల్గొన్నారు.

సిఐటియు నగర కమిటీ ఎన్నిక

కడప అర్బన్ :నగరంలో నిర్వహించిన సిఐటియు ఐదవ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నగర అధ్యక్షులుగా పి. చంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి. వెంకట సుబ్బయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మనోహర్ తెలియజేశారు. సోమవారం సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29,30 కడప నగరంలో పెద్ద ఎత్తున నిర్వహించే సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నగర కోశాధికారిగా వెంకట సుబ్బమ్మ, కార్యదర్శులుగా వై.ఎం. కేశవులు, మహేష్, సుబ్బ రాయుడు, ఉపాధ్యక్షులుగా సుంకర రవి, మహబూబ్ తార, అంజనీదేవి, కమిటీ సభ్యులుగా సుదర్శన్, ప్రభాకర్, వినీల, బ్రహ్మానందరెడ్డి, రవికుమార్, గోవిందు, హరి, ప్రకాష్, కిరణ్, వెంగమాంబ ఎన్నికయ్యారని పేర్కొన్నారు.



చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య

ఎన్‌సిసి క్యాంపు ప్రారంభం

కడప : నగరంలోని తెలుగు గంగ కాలనీలో30 ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్‌సిసి క్యాంపు నిర్వహించారు. ఈ సం దర్భంగా కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ విభోర్ గుప్తా మాట్లాడుతూ క్యాంపులో డ్రిల్, మ్యాప్ రీడింగ్, ఆయుధ శిక్షణ, ఫీల్డ్ క్రాఫ్ట్, బాటిల్ క్రాఫ్ట్ వంటి వాటిలో ప్రత్యేక శిక్షణ ఇస్తారని చె ప్పారు. శిక్షణ కార్యక్రమానికి ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాల నుంచి నుంచి మొత్తం 540 మంది క్యాడెట్లు హాజరవుతారన్నా రు. కార్యక్రమంలో ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య, అధికారులు మహేష్, వెంకటరమణ, రాజశే ఖర్, ఇమామ్ కాసీం, సరస్వతి, డేవిడ్, ఉమ, ప్రియా, రాజగో పాల్ రెడ్డి, శివ ప్రసాద్, పరేడ్ శిక్షకులు క్యాడెట్లు పాల్గొన్నారు.



పేర్లు రిజిస్ట్రేషన్ చేస్తున్న అధికారులు



స్వరాభిషేకంలో లయన్ పఠాన్ ఖాసిం ఖాన్

కళాకారులను గుర్తించాలి

కడప అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను గుర్తించాలని సీనియర్ ఆడిటర్ లయన్ పఠాన్ ఖాసీం ఖాన్ అన్నారు. సోమవారం విద్యాసాధన కళాశాల, శ్రీ నిహారిక డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో స్వరాభిషేకం గాన లహరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాసిం ఖాన్, జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు తాహిర్, విద్యాసాధన గ్రూప్ ఆఫ్ కాలేజెస్ కరస్పాండెంట్ లయన్ మన్సూర్ అలీ ఖాన్ ప్రసంగించారు. కళా కారులను ప్రతీ ఒక్కరూ ఆదరించాలని కోరారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని పేర్కొన్నారు. రాజుల కాలం నుంచి కలలు, కవులకు మంచి ఆదరణ ఉందన్నారు. కళాకారులకు తన వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో లక్ష్మీనరసింహ, చంద్రశేఖర్, కృష్ణ శాస్త్రి పాల్గొన్నారు.



బహుమతులు సాధించిన విద్యార్థులతో చైర్మన్ సయ్యద్ గౌస్ పీర్

తెలుగులో 'పీస్' విద్యార్థుల ప్రతిభ

కడప అర్బన్ : మరియాపురం ఎస్‌బిఐ కాలనీలో ఉన్న చెందిన పీస్ ఇస్లామిక్ హై స్కూల్ విద్యార్థులు తెలుగులో అద్భుత ప్రతిభ చూపించి అందరినీ అబ్బుర పరిచారని చైర్మన్ సయ్యద్‌గౌస్ అన్నారు. సోమవారం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.పి. బ్రౌన్ గ్రంథాలయం నిర్వహించిన 'బ్రౌన్ గ్రంథాలయ వారోత్సవాలు'లో పాల్గొని బహుమతులు గెలుచుకోవడంతో పాటు అందరి మన్ననలు పొందడం గర్వంగా ఉందన్నారు. వక్తృత్వం పోటీల్లో ప్రోత్సాహక బహుమతి 9వ తరగతి చదువుతున్న సయ్యద్ ముషాహిదా, ధారణ పరీక్షలో షేక్ సారా అంజుమ్, క్విజ్ పోటీల్లో తృతీయ బహుమతి సయ్యద్ ఆలియా పొందారని పేర్కొన్నారు. చిత్రలేఖనం పోటీల్లో తృతీయ బహుమతి 5వ తరగతి చదువుతున్న సయ్యద్ ముఫ్లిహా సన, పద్య పఠనం పోటీల్లో ఏడవ తరగతి చదువుతున్న అఫీఫా ప్రోత్సాహ బహుమతి అందుకున్నారని చెప్పారు.

పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

కలసపాడు : మండలంలోని పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయాలని ఎంపిడిఒ మహబూబ్‌బీ పేర్కొన్నారు. సోమవారం సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఎల్‌ఒలు, వార్డు సభ్యులతో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరి కృషి ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల వ్యాధులు అధికమయ్యే ప్రమాదముందని, ప్రజలను అప్రకమత్తం చేయా లని సూచించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి జి. మురారి, కార్యదర్శులు పాల్గొన్నారు.



శిక్షణలో మాట్లాడుతున్న కార్యదర్శి మహేష్

యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

ప్రజాశక్తి - కడప

జిల్లాలో మాండూస్ తుపాన్ వల్ల జరిగిన నష్ట వివరాలను తక్షణమే సేకరించి ప్రాథమిక నివేదికలు పంపించాలని, అలాగే యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి మాండూస్ తుపాను, భారీ వర్షాలపై కలెక్టర్లు, ఎస్‌పిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుంచి కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు ఎస్‌పి అన్బురాజన ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో మండూస్ తుఫాను ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో పరిస్థితులపై ఆయా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మండూస్ ప్రభావిత ప్రాంతాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక వర్షాల ధాటికి దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, బోర్లు, విద్యుత్ మోటార్లు, స్తంభాలు, మంచినీటి సరఫరా వ్యవస్థ తదితర వాటిని తక్షణమే పునరుద్ధరింపచేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై మాట్లాడే హక్కు లేదు

ప్రజాశక్తి - కడప

జిల్లా అభివృద్ధిపై మాట్లాడే హక్కు టిడిపి నాయకులకు ఎక్కడిదని వైసిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధి గూర్చి తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో జిల్లాకు చేసిందేమీ లేదని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆ పార్టీ నేతలు మాట్లాడటం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. 14 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం కడప జిల్లాకు చేసిన మేలు ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. వైఎస్‌ఆర్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి చెందిందంటే అది ఒక్క వైఎస్ రాజశేఖర్‌రెడ్గ్డి హయాంలోనే అన్నారు. టిడిపికి, ఆ పార్టీ నాయకులకు కాలం చెల్లిందని, ఎన్ని చేసినా ఆ పార్టీ మనుగడ కష్టమే అన్నారు. కేవలం ఉనికి కోసమే టిటిపి నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన

కడప అర్బన్ : కమిషనర్ జి .సూర్య సాయి ప్రవీణ్ చంద్ సోమవారం విశ్వనాథపురం, అంగడివిధి, భాగతసింగ్ నగర్, కాగితలపెంట, రవీంద్ర నగర్, దేవుని కడప, పాత కడప ప్రాంతాలలో పర్యటించారు. పారిశుధ్య పనులను పరిశీలించారు. వాలంటీర్లకు పలు సూచనలు అందించారు. ప్రతి సచివాలయానికి 2 క్లాప్ ఆటోలు ఇచ్చామని, ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేసేలా చూసుకోవాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వసతి గృహ విద్యార్థుల సంక్షేమమే ధ్యేయం

బద్వేలు: వసతి గృహ విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వధ్యేయమని అసిస్టెంట్ డిఎంహెచ్‌ఒ డాక్టర్ చంద్రహాస్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాంఘిక సంక్షేమ బాలుర 1,2, బిసి హాస్టల్, కళాశాల విద్యార్థులకు రక్తహీనత, ఎత్తు, బరువు వైద్యపరీక్షలు నిర్వహించారు. రక్తనమూనాలు సేకరించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, సందీప్, వార్డెన్లు, సూపర్‌వైజర్, ల్యాబ్ టెక్నిషియన్లు, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్లకార్డులతో నిరసన తెలియజేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

కాంట్రాక్టు కార్మికుల మౌనదీక్ష

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని ఆర్‌టిపిపి పవర్ హౌస్ మెయిన్ గేట్ వద్ద సోమవారం రీజినల్ జెఎసి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు తమ నిరసనలో భాగంగా మౌనదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు ముఖ్యమంత్రి ఎన్నికల ముందు నిర్వహించిన పాదయాత్రలో మొట్టమొదటి హామీగా విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారని, మూడున్నర సంవత్సరాలు అవుతున్నా ఆ హామీని నెరవేర్చలేదన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. నిరసనలో జెఎసి నాయకులు, మహిళా కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

16,17న నీటి సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ఈ నెల 16, 17వ తేదీల్లో పట్టణంలో నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ వెంకట్రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దొమ్మర నంద్యాల వద్ద ఉన్న నీటి ట్యాంకులను శుభ్రం చేస్తున్నందున నీటిని సరఫరా నిలిపి వేస్తున్నామని తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన సూచించారు. నీటి సరఫరా నిలుపు వేయు ప్రాంతాలు ఎంపిడిఒ ఆఫీస్ రోడ్డు, అమ్మవారి శాల వీధి, అంబ భవాని వీధి, మచ్చర్ల వీధి, చాకలి వీధి, కమ్మరి వీధి, మార్వాడీ వీధి, గడ్డ వీధి, డొంక వీధి, దుత్తలూరు నగర్, రోటరీ నగర్, సొసైటీ కాలనీ, నేతాజీ నగర్, ఎత్తువవారి కాలనీ, బ్యాంకు కాలనీ, దిగువ పట్నం కాలనీ, లక్ష్మీ నగర్, వెంకటేశ్వర కాలనీ, భాగ్య నగర్ కాలనీ, రామిరెడ్డిపల్లె రోడ్డు, పెద్దపసుపల మోటు, టీచర్స్ కాలనీ అని ఆయన వివరించారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : రాచమల్లు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

కొత్తపల్లి పంచాయతీ పరిధిలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులు ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి హెచ్చరించారు మండలంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎంపిడిఒ కార్యాలయ సభ భవనంలో సోమవారం ఆయన కొత్తపల్లి గ్రామపంచాయతీ సచివాలయ ఉద్యోగులకు, సిబ్బందికి, వార్డు సభ్యులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామపంచాయతీ మౌలిక సదుపాయాల నిమిత్తం ఏ ఏ పనులకు ఎంత అవసరం అవుతాయో నివేదికలు తయారు చేయాలని సూచించారు రాజకీయంతో సంబంధం లేకుండా ప్రజా సమస్యల పట్ల ఉద్యోగులు, కార్మికులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. కొత్తపల్లి పంచాయతీలో జనాభా ఎక్కువ ఉందని, పరిపాలన సౌలభ్యం నిమిత్తం రెండు పంచాయతీలుగా విభజించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు ఇందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సానబోయిన శేఖర్ యాదవ్, సచివాలయ సిబ్బంది, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు

ముద్దనూరు : గ్రామ పంచాయతీల అభివృద్ధికి క్షేత్రస్థాయిలో సిబ్బందితో పర్యటించి ప్రణాళికలు రూపొందించాలని ఎంపిడిఒ రమణారెడ్డి సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని సభా భవనంలో సోమవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించి ఎంపిడిఒ ఆధ్వర్యంలో ఉప మండలాధ్యక్షులు పుష్పలత అధ్యక్షతన అధికారులకు, సర్పంచులకు ఎంపిటిసిలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిఒటి ఇన్‌స్ట్రక్టర్ ముద్దనూరు మేజర్ గ్రామ పంచాయతీ ఇఒ గురుమోహన్, మండల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి అభివృద్ధి చేపట్టాల్సిన ప్రణాళికల గురించి వివరించారు. ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. శిక్షణ మూడు రోజుల పాటు ఉంటుందన్నారు.

అన్నం ప్యాకెట్లు పంపిణీ

వేంపల్లె : వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న అనాథలకు అన్నం ప్యాకెట్లు పంపిణీ చేశారు. సోమవారం రాత్రి స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని మదర్ థెరిస్సా వృద్ధాశ్రమం నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య మోటర్ బైకులో అన్న ప్యాకెట్లును పెట్టుకొని పంపిణీ చేశారు. వర్షాలు కారణంగా ఆయా ప్రాంతాల్లోని వృద్ధులకు తినడానికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఆశ్రమంలో అన్నం చేసుకొని ఆర్‌టిసి బస్టాండ్, మెయిన్ బజార్, నాలుగు రోడ్ల కూడలి, గండి రోడ్డులో ఉన్న అనాథలకు పంపిణీ చేశారు.

IN THE COURT OF II ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT KADAPA

I.A.NO. 134 /2021

O.S.NO. 303 /2021

2) Somanaboina Prabhakar And 3 orthers.

...Plaintiff/ Petitioners

Vs

2) Tadigotla Pothuluri Veeraiah And 12 others.

...Defendant/Respondants

NOTICE TO RESPONDANTS R6, R7, R10, R12, R15, R17, R18, R19, R30, R35, R36, R53, R56.

R6. Gorlamudivety Hema Kumar, son of G. Lakshmaiah, aged 62 years, residing at D.No. 3/1121-3 Police Lines, Kadapa City and District. D.Suryanarayana Reddy,son of Venkata Reddy, aged about 40 years, Hindu, Agiculturist,
R7. Nallaballi Uday Kumar son of N.Rajaratnam. aged 42 years, D.No. 39/607-7 Aravinda Nagar, Kadapa City and District.
R10. Alluri Dhana Bhagyamma, W/o late A. J. Prakash Rao, aged 65 years, residing at D.No 3/1507, police line, Kadapa City and District.
R12. Syed Rahama Thunnisa, W/o S. Ismail, aged54 years, residing at D.No, 14/456, Dastag iripeta, proddatur Municipality, Kadapa District.
R15. Salegandla Jayakar son of S. Sundar Rao, aged 40 years residing at D.No. 25/567,Vasantha Street, Proddatur town, Kadapa district.
R17. Shaik Mahammed kaleemullah, son of late S. Ghouse Moddin, aged 42 years,residing at D.No. 42/190, N.G.0.Colony, Kadapa City and District.
R18. Shiak Masthan valli son of late shaik Dadashaheb, aged 65, D.No. 3/947, flat No.7, Police line, Kadapa City and District.
R19. Murikinati Arunachalam son of Late M.Subba Raghavulu, aged 68 years, residing atD.No. 7/79-3, bhagyanagar colony, Chinna chowk, Kadapa City, and District.
R30. Thota Yamini Poorna, D/o late T.Subbaiah, aged 24 years, Flat No 44-52 part 52Sairam Colony, Lingojiguda, Saroopnagar, Ranga Reddy District.
R35. Komanduru Suresh,son of K. Sreenivas, aged 49 years, residing at D.No 16/678-1, K.S.R.Colony, Kadapa City and District.
R36. Musalimadugu Chinnaiah son of M. Yanadiya,aged 78 years, residing at D.No.22/42, Patha Kadapa, Kadapa City and District.
R53. Dudekula Subba Rayudu son of D. Buchhanna, aged 67 years, residing at D.No. 20/12, Akula veedi, Kadapa City and District.
R56. Gadiboina Malleswari, Son of Pitchaiah, aged 64 years, residing at D.No.7/473, Bagya Nagar Colony, H/o Chinna Chowk, Kadapa City and District.

పై తెలిపిన ప్రతివాదికి నోటీసు కొరకు 20/12/2022వ తేదీన వాయిదా వేసి వుండినారు. ఉదయం 10.30 గం॥లకు పై తెలిపిన ప్రతివాదిపై కనబరచిన తేదినందు అతను కాని అతని తరపున వకీలు ద్వారా కానీ ఆక్షేపణలు తెలియగోరుచున్నాము. అట్లు లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.

//By Order of the Hon'ble Court//

P.RAGHUNATH REDDY

Advocate For Petitioner, Kadapa.

IN THE COURT OF II ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT KADAPA

O.S.NO. 303 /2021

1) Somanaboina Prabhakar And 3 orthers.

...Plaintiff

Vs

1) Tadigotla Pothuluri Veeraiah And 12 others.

...Defendant

NOTICE TO DEFENDANT D6, D7, D10, D12, D15, D17, D18, D19, D30, D35, D36, D53, D56.

D6. Gorlamudivety Hema Kumar, son of G. Lakshmaiah, aged 62 years, residing at D.No. 3/1121-3 Police Lines, Kadapa City and District. D.Suryanarayana Reddy,son of Venkata Reddy, aged about 40 years, Hindu, Agiculturist,
D7. Nallaballi Uday Kumar son of N.Rajaratnam. aged 42 years, D.No. 39/607-7 Aravinda Nagar, Kadapa City and District.
D10. Alluri Dhana Bhagyamma, W/o late A. J. Prakash Rao, aged 65 years, residing at D.No 3/1507, police line, Kadapa City and District.
D12. Syed Rahama Thunnisa, W/o S. Ismail, aged54 years, residing at D.No, 14/456, Dastag iripeta, proddatur Municipality, Kadapa District.
D15. Salegandla Jayakar son of S. Sundar Rao, aged 40 years residing at D.No. 25/567,Vasantha Street, Proddatur town, Kadapa district.
D17. Shaik Mahammed kaleemullah, son of late S. Ghouse Moddin, aged 42 years,residing at D.No. 42/190, N.G.0.Colony, Kadapa City and District.
D18. Shiak Masthan valli son of late shaik Dadashaheb, aged 65, D.No. 3/947, flat No.7, Police line, Kadapa City and District.
D19. Murikinati Arunachalam son of Late M.Subba Raghavulu, aged 68 years, residing at D.No. 7/79-3, bhagyanagar colony, Chinna chowk, Kadapa City, and District.
D30. Thota Yamini Poorna, D/o late T.Subbaiah, aged 24 years, Flat No 44-52 part 52Sairam Colony, Lingojiguda, Saroopnagar, Ranga Reddy District.
D35. Komanduru Suresh,son of K. Sreenivas, aged 49 years, residing at D.No 16/678-1, K.S.R.Colony, Kadapa City and District.
D36. Musalimadugu Chinnaiah son of M. Yanadiya,aged 78 years, residing at D.No.22/42, Patha Kadapa, Kadapa City and District.
D53. Dudekula Subba Rayudu son of D. Buchhanna, aged 67 years, residing at D.No. 20/12, Akula veedi, Kadapa City and District.
D56. Gadiboina Malleswari, Son of Pitchaiah, aged 64 years, residing at D.No.7/473, Bagya Nagar Colony, H/o Chinna Chowk, Kadapa City and District.

పై తెలిపిన ప్రతివాదికి నోటీసు కొరకు 20/12/2022వ తేదీన వాయిదా వేసి వుండినారు. ఉదయం 10.30 గం॥లకు పై తెలిపిన ప్రతివాదిపై కనబరచిన తేదినందు అతను కాని అతని తరపున వకీలు ద్వారా కానీ ఆక్షేపణలు తెలియగోరుచున్నాము. అట్లు లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.

//By Order of the Hon'ble Court//

P.RAGHUNATH REDDY

Advocate For Plaintiff, Kadapa.

దెబ్బతిన్న పంటలను గుర్తించాలి : ఎంపిపి



అనంతపురం వద్ద పంటలను పరిశీలిస్తున్న ఎంపిపి, అధికారులు

ప్రజాశక్తి - చాపాడు

మాండూస్ తుపాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను గుర్తించి రైతులకు తగు న్యాయం చేయాలని ఎంపిపి టి.లక్ష్మమయ్య అధికారులకు సూచించారు. వ్యవసాయ అధికారులు, ఊటుకూరు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు మండల పరిధిలోని అల్లాడుపల్లె, అనంతపురం, నెర్రవాడ, చాపాడు గ్రామాల్లో సోమవారం వర్షానికి దెబ్బతిన్న వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ నూర్పిడి దశకు వచ్చిన వరి పంట వర్షం కారణంగా నేలకొరుగుతుందన్నారు. వ్యవసాయ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న పంటలను, నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ద్వారా నష్టపోయిన రైతులను ఆదుకునేలా చర్యలు చేపడతామన్నారు.

తడిసిన ధాన్యాన్ని కాపాడుకునే ప్రయత్నం చేయాలి : శాస్త్రవేత్తలు

మాండుస్ తుపాన్ కారణంగా నేలకొరుగుతున్న వరి పంటను నూర్పిడి చేసిన వరి ధాన్యాన్ని రైతులు కాపాడుకునే ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ఉటుకూరు పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు రామలక్ష్మి, ప్రత్యూష సూచించారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న వరి పంటను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ నేలకొరుగుతున్న వరి పంట మొలకలు రాకుండా ఐదు శాతం ఉప్పును కలిపిన నీటిని చల్లాలన్నారు. నూర్పిడి చేసిన వరి ధాన్యం ఉంటే కిలో ఉప్పును పొడిచెత్తతో కలిపి ధాన్యంపై చల్లాలన్నారు. తద్వారా ధాన్యం మొలకెత్తకుండా కాపాడుకోవచ్చునని సూచించారు. కార్యక్రమంలో ఎడిఎ కృష్ణమూర్తి, వ్యవసాయ అధికారి మ్యాగీ, విఎఎలు, మాజీ కెసి చాపాడు చానల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోముల మహేశ్వర్‌రెడ్డి, సివి సుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మైదుకూరు : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మాండూస్ తుపాను కారణంగా పంటలు దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం ఊటుకూరు కడప శాస్త్రవేత్తలు సి.ప్రత్యూష, ఎస్. రామలక్ష్మిదేవి, మైదుకూరు ఎఒ ప్రసన్న, మండల ఉద్యాన అధికారి కృష్ణతో కలిసి నంద్యాలంపేటలో వరి, మినుము పంటలను, ఉప్పగుంటపల్లిలో టమాట, కంది పంటలను పరిశీలించారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట అక్కడక్కడా నేల వాలిపోవడాన్ని వారు పరిశీలించారు. పడిపోయిన వరి మొక్కలను నిలబెట్టి కట్టుకోవాలని సూచించారు. పలు పంటల సంరక్షణకు వారు రైతులకు సూచనలు చేశారు.

వర్షంతో దెబ్బతిన్న పంటలు



రావులపల్లెలో నేలకొరిగిన వరి పంట

ఖాజీపేట : అకాల వర్షం వల్ల పంటలకు ఎనలేని నష్టం వాటిల్లడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తుపాను ప్రభావం వల్ల పంటలు పూర్తిగా నీట మునిగాయని, పెట్టుబడులు కూడా దక్కే పరిస్థితి లేదని రైతులు కన్నీటి పర్యం తమవుతున్నారు. కొన్ని రోజులుగా వాతా వరణంలో నెలకొన్న మార్పుల వల్ల తుపాన్లు సంభ విస్తున్నాయి. ప్రస్తుతం మాం ఃడూస్ తుపాన్ ప్రభావం వల్ల వర్షాలు కురుస్తుండడంతో అన్ని రకాల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 310 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారులు వెల్లడిం చారు. తుపాన్ ప్రభావం వల్ల వర్షాలు ఇలాగే కొనసాగితే పంటలు ఏ మాత్రం చేతికందవని రైతులు ఆందోళనలో ఉన్నారు. పంట నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని రైతులు అధికారులను కోరుతున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందని ఆవేదన చెం దుతున్నారు. ఉన్నతాధికారుల క్షేత్రస్థాయిలో పర్యటించి నష్ట పోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సకాలంలో జీతాలు, పింఛన్లు ఇవ్వలేని ప్రభుత్వం : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

సకాలంలో ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు, పింఛన్లు, కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చేందుకు ప్రభుత్వానికి గతిలేదని పిసిపి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి విమర్శించారు. స్థానికంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపంగి నూనె అన్నట్లు ప్రభుత్వం రోజుకోక సలహాదారున్ని నియమిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో సలహాదారునికి నెలకు సరాసరి రూ.5లక్షల ప్రభుత్వ సొమ్ములను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి సొంత పత్రికకు, టివి ఛానల్‌కు ప్రకటనల రూపంలో ఏడాదికి రూ.100 కోట్లు మళ్లిస్తున్నట్లు ఆరోపించారు. 2.5 లక్షల మంది వాలంటీర్లకు, 1.5 లక్షల గ్రామ సచివాలయం సిబ్బందికి సాక్షి పత్రిక సరఫరాకు ఒకొక్కరికి నెలకు రెండు వందలు చొప్పున ఏడాదికి రూ.100 కోట్లు ప్రభుత్వ సొమ్మును సాక్షికి యాజమాన్యానికి ప్రభుత్వం చెల్లిస్తోందని ఆరోపించారు. అధికార దుర్వినియోగానికి ఇది పరాకాష్ట అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని 13వ షెడ్యూల్ ప్రకారం నాటి యుపిఎ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు పెట్రోలియం విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేసిందన్నారు. ఎనిమిదిన్నర సంవత్సరాలైనా అతీగతీ లేదని చెప్పారు. కేంద్రం రూ.1055 కోట్లు మంజూరు చేసిందన్నారు. కాని రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేయని కారణంగా పనులు ప్రారంభం కాలేదని తులసిరెడ్డి తెలిపారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం అసమర్థతకు మచ్చు తునక అన్నారు.

గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలం : టిడిపి

ప్రజాశక్తి - వేంపల్లె

పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, పులివెందుల రైతు విభాగం అధ్యక్షుడు నాగభూషణంరెడ్డి పేర్కొన్నారు. రైతులను ఆదుకోవాలని టిడిపి ఆధ్వర్యంలో సోమవారం వేంపల్లెలో వారు మౌనదీక్షను చేపట్టారు. అనంతరం రామమునిరెడ్డి, నాగభూషణంరెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండించిన పంటలకు గిట్టుబాటు లేకపోవడంతో రాష్ట్రంలో రోజురోజుకూ రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో లేవన్నారు. మాండూస్ తుపాన్ కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాఘవరెడ్డి, మైసూరారెడ్డి, సుధాకర్‌రెడ్డి, గణేష్ నాయక్, తుపాకుల గంగిరెడ్డి, మల్లికార్జున, పిపి చెంద్రాయుడు, మహమ్మద్, తెలంగాణ వలి, వీరబద్ర, గోగుల మల్లికార్జున, డక్కా రమేష్, జయరామిరెడ్డి, పాపిరెడ్డితోపాటు పలువురు రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



మండల ప్రత్యేకాధికారికి వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

పేదలకు వరం సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు వరాలని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మల్లేపల్లి పంచాయతీ లింగాలదిన్నెపల్లె, ఎస్‌టి కాలనీ, మల్లెపల్లి గ్రామాల్లో సోమవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జోరు వానలో కూడా ఎమ్మెల్యే ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్లెట్లను పేదలకు అందించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి వీరనారాయణరెడ్డి, జడ్‌పిటిసి ముత్యాల రామగోవింద్‌రెడ్డి, బ్రహ్మంగారిమఠం సింగిల్ విండో అధ్యక్షులు నేలటూరి సుబ్బారెడ్డి, మల్లేపల్లి ఉపసర్పంచు సి.కొండారెడ్డి, మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, ఎంపిడిఒ వెంగమునిరెడ్డి, ఇన్‌ఛార్జి తహశీల్దార్ రమేష్‌రెడ్డి, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

జమ్మలమడుగు : క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 11వ వార్డులో సోమవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దళారీ వ్యవస్థ ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందించాలనే ఆలోచనతో వాలంటరీ, సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి తీసుకువచ్చారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్య క్రమాలను ఓర్వలేక టిడిపి అసత్యాలను ప్రచారం చేస్తోందన్నారు. ఎవరైనా అర్హులు ఉండి సంక్షేమ పథకాలు అందలేదంటే వారికి మంజూరు చేయిస్తామన్నారు. జగన్ ప్రభుత్వానికి 2024 ఎన్నికల్లో పూర్తి మెజార్టీ ఇవ్వాలని ఆయన ప్రజలకు పిలు పునిచ్చారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ, 11వ వార్డు కౌన్సిలర్ పోచిరెడ్డి, డైరెక్టర్ మార్బుల్ శ్రీను, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నకిలీ ఎరువుల గుట్టురట్టు


- లైసెన్స్ లేకుండా తయారీ, పక్కా సమాచారంతో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక ఎర్రగుంట్ల రోడ్డులోని పాలకేంద్రం సంబంధించి గోడౌన్‌లలో నకిలీ ఎరువుల తయారీపై సోమవారం మెరుపు దాడులు చేసి దాదాపు రూ.9 లక్షల విలువ చేసే 12 రకాల నకిలీ ఫర్టిలైజర్, క్రిమి సంహారక మందులను ఎడిఎ సురేష్‌రెడ్డి, ఎఒ శివశంకర్‌రెడ్డి సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రొద్దుటూరు మిల్క్ ఫ్యాక్టరీ (పిఎంఎఫ్) కేంద్రంగా యర్రగుడి హరినాథ్‌రెడ్డి అనే వ్యక్తి నకిలీ క్రిమి సంహారక మందులు, ఫర్టిలైజర్ల దందా యథేచ్ఛగా కొనసాగిస్తున్నాడు. బెంగళూరు, హైదరాబాదు తదితర ప్రాంతాల నుంచి ముడి సరుకు కొనుగోళ్లు, కల్తీ చేసిన పలు రకాల ఫర్టిలైజర్లు నకిలీ బ్రాండ్ల పేర్లతో రాయలసీమలోని అన్ని జిల్లాలకు సరఫరా చేస్తున్నారన్నారు. సోమవారం అధికారులు నిర్వహించిన మెరుపు దాడుల్లో విస్తుపోయే నిజాలు బయటికి వస్తున్నాయి. లక్షల్లో విలువ చేసే పలు రకాల ఫర్టిలైజర్లు ఛత్తీస్గఢ్, బిహార్ నుంచి కూలీలను రప్పించి ఇక్కడ కల్తీ చేస్తూ, రైతులకు నాసిరకం మందులను సరఫరా చేస్తున్నారు. ఎలాంటి ట్రేడ్ మార్కు, లైసెన్సు లేకుండా నకిలీ వ్యాపారం చేస్తున్నారని అధికారులు తెలిపారు. నిందితుడిపై 6ఎ కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచారు. దాడుల్లో విఎఎ హరేంద్ర, చిట్టిబాబు, మనోహర్, ప్రతాప్, విఆర్ఒ రవిప్రకాష్ పాల్గొన్నారు.



నకిలీ ఎరువులను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు



దీక్ష శిబిరం వద్ద చర్చిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎమ్మెల్యే హామీతో భూ నిర్వాసితుల దీక్ష విరమణ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఆర్‌టిపిపిలో 600 మెగావాట్ల గేటు వద్ద ఇరవై రెండు రోజుల నుంచి భూ నిర్వాసితులు చేస్తున్న దీక్షను సోమవారం విరమించారు. భూ నిర్వాసితులు చేస్తున్న దీక్ష శిబిరాన్ని సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, సిఇ మురళీకృష్ణ సందర్శించారు. భూ నిర్వాసితులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యను ఎపి జెన్‌కో ఎండి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని, న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు భూ నిర్వాసితులు రిలే నిరాహార దీక్షలను విరమించారు. దీక్షా శిబిరంలో కూర్చున్న భూ నిర్వాసితులకు సిఇ మురళీకృష్ణ నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు.

బ్యాగు అప్పగింత

ప్రజాశక్తి - మైదుకూరు



బ్యాగును అందజేస్తున్న ఆర్‌టిసి సిబ్బంది

చెన్నయ్ పట్టణానికి చెందిన బక్క రవిచంద్రన్ తన కుటుంబ సభ్యులతో కడప వెళ్లేందుకు కర్నూలు జిల్లా చాగలమర్రిలో మైదుకూరు డిపో ఆర్‌టిసి బస్సు ఎక్కి మైదుకూరులో దిగారు. అక్కడి నుంచి కడపకు వెళుటకు లగేజ్ బ్యాగ్‌తో ప్రొద్దుటూరు వెళ్లే బస్సు ఎక్కారు. టిక్కెట్టు కొడుతూ కండక్టర్ వారిని ఎక్కడకు వెళ్లాలి అని అడగగా వారు కడపకు అని సమాధానం ఇచ్చారు. కండక్టర్ ఇది కడపకు వెళ్లదు.. ప్రొద్దుటూరు అని చెప్పడంతో వారు హడావుడిగా బస్సు దిగారు. లగేజి బ్యాగ్ మర్చిపోయారు. బస్సు కదిలిన తర్వాత లగేజీ బ్యాగ్ గుర్తుకు రాగా అక్కడ ఉన్న కంట్రోలర్ వద్దకు వెళ్లి సమాచారమిచ్చారు. కంట్రోలర్ జనరల్ ఎడిసి లక్ష్మయ్యను కలవమని చెప్పారు. వారు ఎడిసిని కలవగా ప్రొద్దుటూరు వెళ్లిన బస్సును గుర్తించి బస్సు రాగానే బస్సు ఎక్కి చూడగా లగేజ్ బ్యాగ్ అక్కడే ఉంది. అందులో ఉన్న వస్తువుల విలువ దాదాపు రూ.30వేలుగా గుర్తించారు. ఆ బ్యాగును ఎడిసి లక్ష్మయ్య. బస్టాండ్ అవుట్ స్టాంగ్‌లో పనిచేయుచున్న పి.రజిని. సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ పుల్లయ్య సమక్షంలో బ్యాగ్‌ను రవిచంద్రన్ కుటుంబానికి అందజేశారు. బ్యాగును అందుకున్న రవిచంద్రన్ వారి కుటుంబ సభ్యులు ఆర్‌టిసి వారికి ధన్యవాదాలు తెలిపారు.

మాలమహానాడు మండల అధ్యక్షులుగా అరుణ్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

కడప జిల్లా మాల మహానాడు ప్రొద్దటూరు మండల అధ్యక్షులుగా మేకల అరుణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాల మహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి పొన్నతోట జయచంద్ర పేర్కొన్నారు. స్థానిక అమృతనగర్ మాల మహానాడు కార్యాలయంలో సోమవారం జయచంద్ర మాట్లాడుతూ మాలలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ముందుకు రావాలన్నారు. ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా గత ప్రభుత్వం మాదిరిగానే రుణాలు మంజూరు చేయాలన్నారు. రాయచోటి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని మాయం చేయడంపై మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రక్షణ లేదంటే ఇక సామాన్య దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల పరిస్థితి ఏంటో అర్థమవుతోందన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని మాయం చేసిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని తహశీల్దార్ కార్యాలయంలో రెండు మూడు రోజుల్లో మళ్లీ ప్రతిష్ఠించకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాల మహానాడు ప్రొద్దుటూరు నియోజకవర్గ అధ్యక్షులు ఏటూరు రాజు, కడప నియోజకవర్గ అధ్యక్షులు కనగల్ల సుభాష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఎర్రగుంట్లకు సహకరించండి : కమిషనర్

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్వచ్ఛ ఎర్రగుంట్లకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ కోరారు. నగర పంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా మొదటిరోజు సోమవారం పారిశుధ్య కార్మికులు, శానిటరీ సెక్రటరీలు ఇంటింటి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక 17వ వార్డులో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ చెత్తను బహిరంగ స్థలాల్లో వేయకుండా తమ ఇంటి వద్దకు వచ్చు మున్సిపల్ వాహనాలకు అందించాలని, తడిచెత్త, పొడిచెత్తగా వేరు చేసి ఇవ్వాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఎరికలరెడ్డి, మేనేజర్ పుల్లయ్య, మెప్మా సిఒ వసంత్, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.



స్వచ్ఛత గురించి ప్రజలకు వివరిస్తున్న కమిషనర్ జగన్నాథ్

తెలుగు భాషోద్ధారకుడు సిపి బ్రౌన్

ప్రజాశక్తి - వేంపల్లె

ఆంగ్లేయుడైనా సిపి బ్రౌన్ తెలుగు భాషోద్ధారకుడుగా, తెలుగు సూర్యుడుగా ప్రకాశించాడని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం సిపి బ్రౌన్ 138వ వర్ధంతిని పురస్కరించుకుని తులసిరెడ్డి బ్రౌన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపి బ్రౌన్ తెలుగు నేర్చుకొని తెలుగు నిఘంటువును రచించినట్లు చెప్పారు. తెలుగు వాడైనా సిఎం జగన్ తెలుగు భాష విధ్వంసకుడుగా తయారైనట్లు విమర్శించారు. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ జగన్ ప్రభుత్వం జిఒ 85ను జారీ చేయడం చారిత్రక తప్పిదమని చెప్పారు. ఈ జిఒను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, శివ, సత్తార్, బద్రీ, రాఘవయ్య పాల్గొన్నారు.

గంజాయి, డ్రగ్స్ మాఫియాను అరికట్టాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మాఫియాని అరికట్టాలని తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు డిమాండ్ చేశారు. ప్రొద్దుటూరు మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఎస్ఐకి వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి ఎక్కడి నుంచి రవాణా అవుతుందో తెలుసుకోవాలన్నారు. మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపి యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలు కాకుండా కాపాడాలన్నారు. డ్రగ్స్ నియంత్రణ విషయంలో ఎంతటివారినైనా ఉపేక్షించవద్దని, ఈ విషయంలో అధికార పార్టీకి చెందిన వారైనా సరే శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో బిసి సాధికారక కమిటీ స్టేట్ కన్వీనర్ మధుబాబు, మండల ఉపాధ్యక్షుడు షరీఫ్, తెలుగు యువత నాయకులు ఆంజనేయులు, పల్లా సాయిరాం, మధు, సుభాన్, ప్రసాద్, శేషారెడ్డి, మాబు స్థానిక తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ వాయిదా

ప్రజాశక్తి - మైదుకూరు

విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ఈనెల 13న స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించతలపెట్టిన మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ఎంఇఒ పద్మలత తెలిపారు. తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. తర్వాత ఎప్పుడనేది త్వరలో నిర్ణయిస్తామని ఆమె పేర్కొన్నారు.